సంపుటం 11 సంచిక 68

Reg H No 45 Estd 1925

గోలకొండపత్రిక

12-3-1958 హైదరాబాదు బుధవారం

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

100816

పద్యాలలో బడ్జెటుపై చర్చా ప్రసంగం

న్యూఢిల్లీ మార్చి 11

రాజ్య సభలోని కవి సభ్యుడు శ్రీ మైథిలీ శరణగుప్త నేడు తన ప్రసంగాన్ని హిందీ పద్యాల్లో చదివారు

బడ్జెటు చర్చ సందర్భంగా కవితలో ఉపన్యాసం విన్న తర్వాత ఆర్థిక మంత్రిగా వ్యవహరిస్తున్న ప్రధాని నెహ్రూ తన జవాబు ప్రసంగంలో యీ కవితోపన్యాసాన్ని పేర్కొని "ఈ కవులతో పేగడం కష్టమే నేను చెప్పవలసిందంతా ఉత్త చప్పిడి వచనంకదా!" అన్నారు

(యు పి ఐ)

తాజ్ మహలును మరమ్మతు ఖర్చులు

న్యూఢిల్లీ మా 11

ఆగ్రాలో తాజ్‌మహల్‌కు 19 2 నుంచి ఇంతవరకు మ[illegible] క్రింద ఎంత మొత్తం వెచ్చింప బడిందని లోక్ సభలో శ్రీ డి సి శర్మ సర్దార్ ఇక్బాల్ సింగ్‌లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర విద్యా శాస్త్రీయ పరిశోధనల మంత్రిత్వశాఖలో మంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి క్రింద సమాచారమిచ్చారు -

సంవత్సరం 1952-53 ఖర్చు 56 917 రూ లు 1953-54 67,070, 1954-55 86 149 1955-56 71 202 1956-57 30 924 (1957 నవంబరు నెలాఖరు వరకూ)

ముందున్నది ముసుర్లపండుగ, 1960-63 బహుగడ్డుదినం

గ్రామాధికార్ల వ్యవస్థ రద్దు వీలుకాదు

అసెంబ్లీలో శ్రీకళావేంకట్రావు ప్రకటన: భూగరిష్ఠ పరిమితిపై ఊహాగానాలువద్దని హెచ్చరిక

హైదరాబాదు, మార్చి 10

గ్రామాధికారుల వ్యవస్థను రద్దు పరచడానికి ఇది అదను కాదని యీవేళ రాష్ట్ర శాసనసభలో తనశాఖ డిమాండ్ల పై చర్చకు జవాబిస్తూ రెవెన్యూమంత్రి శ్రీ కళా వేంకట్రావు అన్నారు భూసంస్కరణలు అమలు పరచడానికే కాంగ్రెసు కృతనిశ్చయమై ఉందనీ త్వరలోనే బిల్లు ప్రవేశపెట్టబడుతుందనీ స్థూలంగా చెప్పాలంటే ప్లానింగు కమిషన్ ఆదేశించిన సిద్ధాంతాలకు అనుగుణంగానే భూసంస్కరణలు రూపొందింపబడుతాయనీకూడా ఆయన ప్రకటించారు

భూమ్యాదాయం, జిల్లా పరిపాలన, శ్రామం, జమీందార్లకు నష్టపరిహారం మున్నగు పద్దులకు చెందిన 5 82 కోట్ల డిమాండ్లు నేడామోదింప బడ్డాయి

గ్రామాధికారుల వ్యవస్థను రద్దు పరచడానికి యిది సమయంకాదంటూ శ్రీ కళా వెంకట్రావు తమ ప్రసంగంలో జమాబందీ వ్యవహారాల నిర్వహించడమే కాకుండా గ్రామాధికార్లు గ్రామ శాంతిభద్రతలను నిర్వహిస్తున్నారనీ వారినిప్పుడు తొలగిస్తే చాలా ఇబ్బందులు ఏర్పడుతాయనీ అన్నారు

ఇరవై ఎకరాలపైబడి భూ వసతి కలవారంతా లెక్కలు అందజేయాలని జారీఅయిన ఆర్డినెన్సు మూలంగా కౌల్దార్ల బేదఖలీలు పెద్ద భూకమతాలు విభజించడం జరిగాయన్న ప్రతిపక్షాల ఆరోపణ నాయన ఒప్పుకోలేదు ఆర్డినెన్సు జారీ చేసినప్పటినుండి ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ ఫీజులుగా 10 లక్షలు మాత్రమే వసూలైనందున భారీయెత్తున మార్పులు జరుగలేదనడానికి యిదేతార్కాణమని శ్రీ వేంకట్రావు అన్నారు భూముల విభజన ఎంతవరకూ జరుగుతున్నదో భూముల విభాగపు రిజిస్ట్రార్ చాల జాగ్రత్తగా గమనిస్తున్నట్లాయన చెప్పారు

అసలు భూమి గరిష్ఠపరిమితి ఇంత అయి ఉంటుందని అంచనాలు వేసి ఊహించుకోడం కూడదని ఆయన హెచ్చరించారు

సేకరింపబడిన లెక్కల ప్రకారం ఒక్కతూర్పుగోదావరి జిల్లాను మినహాయిస్తే మిగిలిన ఆంధ్రప్రాంత మంతటా 20 ఎకరాలు అంతకు పైబడిన మెట్ట భూమికలవారు 59 వేల మంది, 20 ఎకరాల మాగాణి కలవారు 3 వేల మంది, మెట్ట మాగాణి భూములు కలిసి 20 ఎకరాలు పైగా కలవారు లక్షమంది ఉన్నారని తేలినట్లు శ్రీ వెంకట్రావు వివరించారు విశాఖపట్నం జిల్లాలో ఒక్క వ్యక్తికే వెయ్యి ఎకరాల పైగా మెట్ట భూమి ఉందట

భూకమతాల రికార్డుల్ని నిర్వహించడంలో ఉత్తరప్రదేశ్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లాయన అన్నారు

ప్రభుత్వం హరిజనాభ్యున్నతికోసం అతురత చెందుతున్నదనీ ముఖ్యంగా నేద్యయోగ్యభూమి ఎంత ఉన్నదీ వివరాలు సేకరిస్తున్నదనీ కూడా ఆయన తెలిపారు

గ్రామాధికారులు ప్రభుత్వంలోపని చేసే పూర్తికాల ఉద్యోగులుకారనీ వారి జీతనాతాలను లోయర్ డివిజన్ క్లర్కులస్థాయికి పెంచడం అసాధ్యమనీ శ్రీ వేంకట్రావు అన్నారు

నేడు యీ డిమాండ్లపై చర్చలో 18 మంది పాల్గొన్నారు అందరూ రెవెన్యూశాఖ పరిపాలనా పద్ధతుల్ని దుయ్యబట్టారు

చర్చ వివరాలు

నేడు రెవెన్యూ డిమాండ్లపై చర్చలో పాల్గొంటూ మాజీ హరిజనమంత్రి శ్రీ వేముల కూర్మయ్య ప్రభుత్వం హరిజనులపట్ల ప్రతీకార దృక్పథాన్ని విడనాడకపోతే యీనూరు జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు గెలువజాలదని హెచ్చరిక చేశారు కాంగ్రెసు ప్రకటించిన సామ్యవాద రీతివ్యవస్థానిర్మాణం లక్ష్యంనుండి ప్రభుత్వం వైదొలగి నడుస్తున్నదని ఆయన ఆరోపించారు భూసమస్యకు భూసంస్కరణలకన్న సహకార వ్యవసాయమే పరిష్కార మార్గమని ఆయన అభిప్రాయం వెల్లడించారు

శ్రీ వి గోపాలకృష్ణ (కాం)మాట్లాడుతూభూకమతాలపై గరిష్ఠపరిమితిని నిర్ణయిస్తే వ్యవసాయోత్పత్తులపట్ల భూభామందులక్రద్ధ తగ్గిపోతుందన్నారు మరో కాంగ్రెసుసభ్యుడు పరిమితి నిర్ణయాన్ని ఒక్క వ్యవసాయ రంగానికే పరిమితం చేయకుండా అన్ని రంగాలకూ వర్తింప జేయాలిసిందిగా కోరారు

భూసంస్కరణలవల్ల అధికోత్పత్తి జరుగకపోగా భూమిముక్కలుముక్కలైపోతుందనీ ప్రభుత్వం రు 5400 ఆదాయంవచ్చే భూమినిగరిష్ఠ పరిమితిగా నిర్ణయించదలిచినట్లు పుకార్లు బయలుదేరాయనీ అవే నిజమైతే ఆదాయపరిమితి నిర్ణయం చాలదనీ శ్రీ రాంరెడ్డి (నేషనలిస్టు) పేర్కొన్నారు

భూసంస్కరణలను గురించి ఒక రన్నది మరొకరు కాదంటూమంత్రులు రకరకాల ప్రకటనలు చేస్తున్నందున గ్రామాల్లో అస్థిరభావముఅయోమయ స్థితి ఏర్పడుతున్నదని శ్రీ సాగిసూర్య నారాయణరాజు (కాం) అన్నారు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి(కాం) మాట్లాడుతూ ప్రతిపక్షాలవారు భూసంస్కరణ సమస్యను ఒక రాజకీయ సమస్యగా చూపించి ప్రచారం చేసుకుంటున్నందుకు విచారం వెల్లడించారు శాసనసభలో భూసంస్కరణల్ని త్వరలో ప్రవేశపెట్టబడుతాయని నిస్సందేహంగా ప్రకటింపబడి ఉన్నప్పుడు సరైన వ్యక్తి ఎవరైనా విశ్వసించకపోవడం అంటూ ఉండరాదు అన్నారు హైద్రాబాద్ కౌల్దారీ చట్టాన్ని సవరించాలని కూడా ఆయన కోరారు

ప్రజలు అధికారుల మధ్య సమర్థవంతమైన సహకారం లభించేట్లుగా జిల్లా పరిపాలన పద్ధతుల్ని సమీకరించాలని శ్రీమతి ఎల్లా ప్రగడ సీతాకుమారి (కాం) కోరారు ప్రభుత్వంపై ధనవంతులకు మంచి పలుకుబడిఉందని గ్రామస్తులలో అభిప్రాయం ఏర్పడిఉందనీ ఇది తొలగించడానికి తగు చర్యలు అవసరమనీ శ్రీమతి కనకరత్నమ్మ (కాం) సూచించారు

శ్రీ ఎస్ వి కె ప్రసాద్ (పి డి ఎఫ్) ప్రభుత్వం యిప్పటికీ భూసంస్కరణలు ప్రవేశపెట్టనందుకు తీవ్రంగా విమర్శించారు

శ్రీ ఎం రాజేశ్వరరావు (కాం) జమాబందీ పని పంచాయతులకు వదిలిపెట్టవచ్చునని సూచనచేశారు శ్రీ అనంతరెడ్డి (పి డి ఎఫ్) గ్రామాధికారులకు జీతనాతాలు చాలా తక్కువగా ఉన్నందున వారిలో అవినీతి ప్రబలిపోయిందన్నారు శ్రీ పి సూర్యనారాయణ (నేషనలిస్టు) భూకమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయించేప్పుడు పెరిగిపోయిన వ్యవసాయ ఖర్చుకూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు

శ్రీ ఎం నాగిరెడ్డి (కమ్యూ) రెవెన్యూ శాఖవల్ల ప్రభుత్వానికి శాంతేతప్ప లాభంలేదనీ దాన్ని రద్దు పరచవచ్చుననీఅన్నారు భూమిలెక్కలు ఇవ్వాలన్న ఆర్డినెన్సువల్ల కౌల్దార్ల బేదఖలీలు పెద్ద భూముల విభజలు జరిగాయన్నారు పేద హరిజనులను నిర్లక్ష్యంచేసి భూముల్ని రాజకీయజాధితులకు ఇచ్చుకుంటున్నారని ఆయన ఆరోపించారు శ్రీ వి వి రమణారెడ్డి (కాం) గ్రామాధికారులకు కల్పించిన లాభం ఏ మాత్రం చాలదన్నారు శ్రీ బి నరసింహారెడ్డి (కమ్యూ) పి కోదండ రామరెడ్డి (కాం) కూడా చర్చలో పాల్గొన్నారు (యు పి ఐ)

సీటో అస్తిత్వమే జగద్రక్షణకారి!

కమ్యూనిస్టుల ఎత్తుల్ని నమ్మేవీలులేదని ప్రారంభ సమావేశంలో ప్రసంగాలు

మనిలా, మార్చి 11

ఆగ్నేయాశియా సంధి సమాఖ్య (సీటో) మినిస్టీరియల్ కౌన్సిల్ సమావేశం నేడు ఫిలిప్పీన్స్ విదేశాంగ శాఖ కార్యాలయంలో ఫిలిప్పీన్సు అధ్యక్షుడు కార్లోస్ గార్సియా చే ప్రారంభింప బడింది ఏర్ కండిషన్డు గదిలో ప్రతినిధులంతా అర్ధ వృత్తాకారంగా కూర్చోపెట్టబడ్డారు ప్రారంభ సమావేశానికి అన్ని దేశాల ప్రతినిధులూ విలేఖరులనూ రానిచ్చారు, ఇదే బహిరంగ సమావేశం తర్వాత చర్చలన్నీ రహస్యంగా జరుగుతాయి

సీటో రాజ్యాల మంత్రుల సమావేశం జరగడం ఇది నాల్గో సారి

సీటో పరిధిక్రిందకు వచ్చిన దేశాలలోని ప్రజల రక్షణకు ఏ మాత్రం భంగం ఏర్పడదన్న సితి వచ్చేవరకూ సీటోను బలపరుస్తూ ఉండవలసిందేనని గార్సియా తన ప్రారంభోపన్యాసంలో అన్నాడు సీటో పరిధిలోని మలయాకు బ్రిటన్ స్వాతంత్ర్యం ప్రసాదించినందుకాతడు అభినందించాడు

అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ మాట్లాడుతూ ఆగ్నేయాశియాలో కమ్యూనిజం వ్యాప్తిస్థితి కొత్తదురాక్రమణ ప్రయత్నాలు సాగవచ్చునని హెచ్చరించాడు అందరం లొంగివచ్చామా సరే సరి కమ్యూనిజం శాంతిప్రదమైనదే ననిపిస్తుంది లేదా ఎదుర్కొన్నామా మనల్ని యుద్ధోన్మాదులని ఆగడం చేస్తుంది అని ఆతడన్నాడు కమ్యూనిస్టు నాయకులు ఇతర దేశాలకు తాము ఆర్థికసహాయంచేయడం పూర్తి దాక్షిణ్యదృక్పథం తోనేనని ప్రకటిస్తారు కాని, అసలు దాక్షిణ్యమనేదీ కమ్యూనిజంలోనే లేదు అని డల్లెస్ పేర్కొన్నాడు కమ్యూనిస్టు పరిపాలకులు ఆర్థిక వ్యవహారాలకు రాజకీయాలకూ తేడా లేదని ఒప్పుకుంటారు, అంటే, తమ ఆర్థిక సహాయం కమ్యూనిజ విస్తరణకేనని అర్థమవుతుందని ఆతడు హెచ్చరించాడు

బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి సెల్విన్‌లాయిడ్ ప్రతిపాదిత శిఖరాగ్ర సమావేశాన్ని ప్రస్తావించాడు ఫ్రెంచి విదేశాంగ మంత్రి క్రిస్టియన్ పినీ సీటో అవశ్యకమన్నాడు

ఆస్ట్రేలియావిదేశాంగమంత్రి రిచర్డ్ కేసీ ప్రపంచంలోని స్వతంత్ర దేశాలే కమ్యూనిస్టులకు క్రొత్తదార్లు త్రొక్కే అవకాశం ఇస్తున్నాయనీ శిఖరాగ్ర సమావేశానికి రష్యన్లు ఎంతో సుముఖులన్న భావం ప్రచారం చేయడానికి స్వతంత్ర దేశాలు తోడ్పడ్డాయనీ నిజానికి రష్యన్లు అందుకు సుముఖులు కారనీ అన్నారు సీటో కమ్యూనిజాన్ని పూర్తిగా వ్యతిరేక వ్యవస్థ అంటూ కేసీ సీటోవల్లనే గతమూడేళ్ళ క్రితంఉన్నకమ్యూనిజంభయం ఈనాడు ఆగ్నేయాసియాలో లేదన్నాడు

సమావేశాధ్యక్షుడుగా ఎన్నుకోబడిన ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి ఫెలిక్స్ పెర్టాసీటో పని చేయడం తప్పనిసరి అన్నాడు

ప్రారంభ సమావేశం మధ్యాహ్నంతో ముగిసి భోజన విరమణానంతరంనుండి రహస్య సమావేశాలు ప్రారంభమయ్యాయి

(యు పి ఐ)

రాజ్యసభలో ప్రధానినెహ్రూవివరణ

కేంద్ర మంత్రి వర్గంలో మార్పులు

శ్రీ గోపాలరెడ్డికి అవకాశం

న్యూఢిల్లీ మార్చి 11

మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయంవలన కేంద్రమంత్రివర్గంలో ఏర్పడిన కాళీనిపూరించడానికి ముస్లిం మంత్రి నిర్ణయం యింకనూజరగలేదని తెలుస్తున్నది యు పి ఆర్థిక మంత్రి మహ్మద్ ఇబ్రాహింగాని యు పి ఆహార మంత్రి అలీజహీర్‌గాని నియమించబడ వచ్చునట వారిరువురూ లక్నోనుండి ఢిల్లీ వచ్చి నెహ్రూను కలుసుకొని మాట్లాడారు

శ్రీ టి టి కృష్ణమాచారి రాజీనామావలన ఆర్థిక మంత్రిగా ప్రస్తుత వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నియమించ బడగలరట వాణిజ్య పరిశ్రమల శాఖను ట్రాన్సుపోర్టు మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిర్వహించవచ్చు కేబినెట్ హోదా లేని వాయు శాఖ్యా మంత్రి శ్రీ అశోక్ సేన్‌కు కేబినెట్ హోదా లభించవచ్చు ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ తెజవాడ గోపాలరెడ్డి కేబినెటు హోదాలేని స్టేట్ మంత్రిగా నియమించబడ గలరని తెలుస్తున్నది

'టార్జెట్లుసాధిస్తున్నకొద్దీ ఎక్కువైపోతున్న అవసరాలదృష్ట్యా రెండో ప్రణాళికను విస్తృతంగా తయారుచేయాల్సి వచ్చింది'

న్యూఢిల్లీ మార్చి 11

'ఏలు దేశాలనుండి మనం తీసుకున్న ఋణాలను తిరిగి చెల్లించవలసి రాగల గడ్డు రోజులు ఇంకా ముందున్నాయి, 1960-63 లోగా యీ గడ్డు దినాలు తిష్ఠ వేస్తాయి ముఖ్యంగా 1961-62 లోనే 123 కోట్లవరకూ అప్పు మనం తీర్చాలి ఇలా పాపంలాగా అప్పు పెంచుకొని కూర్చుంటే లాభం ఉండదు కనుక యీవిషయం ప్రభుత్వ దృక్పథాన్ని కూడా పూర్తిగా ఆకర్షించింది' అని నేడు ప్రధాని నెహ్రూ రాజ్యసభలో ప్రకటించారు

విదేశాలకు అప్పులు తీర్చడంవల్ల మరో రెండుమూడేళ్ళ వరకూ ఏమీ ఇబ్బందిరాదుగాని తర్వాత రెండు మూడేళ్ళు చాలా కష్టపడాల్సిఉంటుందనీ 1963 దాటితే ఇక ఫర్వాలేదనీ ఆర్థిక మంత్రి హోదాలో శ్రీ నెహ్రూ నేడు బడ్జెట్‌పై చర్చకు జవాబిస్తూ తెలిపారు 1958-59 లో 23 కోట్లు 59-60 లో 35 కోట్లు, 60-61 లో 92 కోట్లు అప్పు తీర్చాలి ఆ తర్వాత గడ్డురోజులు వస్తాయి 1961-62 లో 123 కోట్లు, 62-63 లో 107 కోట్లు 63-64 లో 43 కోట్లు తీర్చాల్సిరాగలదని ఆయన వివరించారు,

కాని ఈ గడ్డు దినాలు రెండు మూడేళ్ళవరకే లేదా అని మాత్రమే మనం ఇక సంతోషించుకోవాలి అని కూడా ఆయన అన్నారు

శ్రీ నెహ్రూ ఇచ్చిన వివరాలు ఇప్పటివరకూ తీసుకున్న ఋణాలకు చెందినవే, తీసుకోనున్న ఋణాల సంగతి వేరు, వాటికి మరోపదేళ్ల తరువాత చెల్లింపులు అవసరమౌతాయి

ఈ ఋణాలను లెక్కప్రకారం తీర్చాలంటే ఆహార ధాన్యాలు దిగుమతిచేసుకోకుండాను ఇనుము ఉక్కు దిగుమతి చేసుకోకుండాను మనం ఎంతగా గడుపుకు పోగలమన్న విషయం చాలా ముఖ్యమైనదని నెహ్రూ అన్నారు ఇనుమూ ఉక్కు విషయంలో కొంత పొదుపు చేసుకోగలుగుతాం కాని ఆహారం విషయంలో ఇంకా గ్రుడ్డిదేవుళ్లమీద నమ్మకాలపెట్టుకొనే నడుస్తున్నామనీ పరిస్థితుల్ని గుప్పిట్లో ఉంచుకోడానికి గ్రుడ్డి దేవుళ్ళ కన్నా మనం తెలివితేటలతో వ్యవహరించాలనీ నెహ్రూ అన్నారు బహుశా మరో పదిహేను సంవత్సరాల్లో వర్షపాతం శాస్త్రజ్ఞుల అదుపాజ్ఞల్లో ఉండవచ్చునని ఆయన అన్నారు దేశం అంతటా అధికోత్పత్తి కృషి సాగుతున్నదనీ గ్రుడ్డిదేవుళ్ళు అన్యథా ప్రవర్తిస్తే తప్ప పరిస్థితికేమీ ఫర్వా ఉండబోదనీ నెహ్రూ తెలిపారు

పన్నుల పరిస్థితి

దేశంలో పన్నులభారం అధికమైనదని తానుకూడా గుర్తించగలను కాని ఉన్న ధనాన్ని వినియోగించడానికి అవకాశాలు లేవంటే తాను ఒప్పుకోజాలనని నెహ్రూ అన్నారు పన్నులకు జడిసి ధనికులు ఉన్నడబ్బును పనికిరాని వెండి బంగారాల రూపంలో దాచుకుంటారని శ్రీమతి రాజకుమారి అమృత కౌర్ కావించిన ప్రసంగాన్ని విమర్శిస్తూ శ్రీ నెహ్రూ అలా జరిగితే అవసరమనితోచినట్లయితే ఆ వెండి బంగారాన్ని బయటకు రాబట్టడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోక తప్పదని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు

మన టార్జెట్లు

ప్రథమ ప్రణాళిక టార్జెట్లను మనం అందుకోగలిగాం కాని ఆ ప్రణాళికాలంలో పెరిగిన జనాభాకు అవసరమైన టార్జెట్లను అందుకోలేదు కాగా ప్రగతి కనిపించడంపోయి తమక వ్యవహారమే బయల్పడడం సహజంఅని నెహ్రూ అన్నారు అందువల్ల మన రెండో ప్రణాళిక మొదటి ప్రణాళిక అంతే ఉండే వీలులేదు మనకు పెరుగుతున్న అవసరాలన్నీ అందుకోగల టార్జెట్లకై రెండో ప్రణాళిక విస్తరించవలసి వచ్చింది అందుకనే భారీ ప్రణాళికను తయారు చేసుకున్నాం అని శ్రీ నెహ్రూ వివరించారు

బడ్జెటును ఒక స్థిమిత దేశపుబడ్జెటుగా కాక ప్రవాహగతిగల అభివృద్ధి సాధక దేశపు బడ్జెటుగా అవగాహన చేసుకోవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు

రాజ్యసభలో బడ్జెట్ పై చర్చ నేటితో పూర్తయింది

(యు పి ఐ)

ఇళ్లపన్నుపై సర్చార్జి రేట్ల సిఫారసు

సెలెక్టుకమిటీ నివేదిక: అసలు ఈ బిల్లు అనవసరమని ముగ్గురుసభ్యుల అభిప్రాయం

హైద్రాబాద్, మార్చి 11

ఆంధ్రప్రదేశ్ పట్టణముల్లోని భవనాలపై పన్నుబిల్లు(1957)ను గురించిన సెలెక్టుకమిటీ నివేదిక రాష్ట్రగెజెటులో ప్రకటించబడింది ఈ బిల్లు శాసనసభలో 1957 నవంబరు 22న ప్రవేశపెట్టబడి ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షుడుగాగల సెలెక్టుకమిటీకి నివేదించబడింది ఈ సెలెక్టు కమిటీ నివేదికలో భవనాల పన్నుపై సర్చార్జి రేటు యీదిగువ విధంగా సిఫారసు చేయబడింది

గత జనాభా లెక్కలప్రకారం 75 వేలు జనాభా లోపుగాగల బస్తీల్లో రు 800 పైగా రు 1200 లోపున ఆదాయంవచ్చే భవనాలపై ఆస్తిపన్నులో 5వ శాతంచొప్పున సర్చార్జి విధింపవచ్చు, అలాగే 75వేలుజనాభాగల బస్తీల్లోను హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాల్లోను రు 420 పైగా రు 1200 లోపుగా ఆదాయం వచ్చే భవనాలపై 5 శాతం, ఉభయ నగరాల్లోను ఇతరమున్సిపాల్టీల్లోను రు 1900 పైగా 1800 లోపుగా ఆదాయంవచ్చే భవనాలపై సర్చార్జి 7న్నర శాతం అలాగే 1800 పైగా ఆదాయంవచ్చే భవనాలపై 10 శాతం సర్చార్జి

ఈ సర్చార్జి వసూళ్ళలో నుండి 5 శాతం ఆ వసూళ్ళకయ్యే ఖర్చుక్రింద మున్సిపాల్టీకి మకట్టాలనీ మరో 47న్నర శాతం వసూలు డబ్బును ఆ మున్సిపాల్టికివ్వాలనీ మిగిలిన47న్నర శాతం ధనాన్ని "మున్సిపల్ సర్వోదయనిధి" అనుపేరుతో విడిగా ఉంచాలనీకూడా సెలెక్టుకమిటీ సూచించింది

మున్సిపాల్టీలకు ఇచ్చేఋణాలపై వడ్డీ 8శాతంకన్న ఎక్కువ ఉండరాదనీ మున్సిపల్ సర్వోదయ నిధిని వినియోగించడానికిస్థానికస్వపరిపాలనామంత్రి అధ్యక్షుడుగా స్థానిక స్వపరిపాలన ఇన్స్పెక్టరు జనరల్ కార్యదర్శిగా మరో ముగ్గురికితక్కువకాకుండా ఐదుగుర్ని మించకుండా సభ్యులుగా ఒక సలహా సంఘం ఏర్పాటు కావాలనీ యీనివేదిక తెలిపింది

ఈనివేదికలోని అంశాలలోకొన్నింటికి శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, పి వెంకటేశ్వర్లు వి విశ్వేశ్వరరావు కె ఎల్ నరసింహారావు, ఎ ఎరుకునాయుడుభిన్నాభిప్రాయాలు వెల్లడించారు

ఇళ్లపన్నును పెంచడానికి మున్సిపాల్టీలకు అధికారం ఉంది కనుక మున్సిపాల్టీల హక్కుల దురాక్రమణ కాగలదు కనుక, ఇప్పటికే అనేక మున్సిపాల్టీల్లో పన్నులభారం విపరీతంగా ఉంది కనుక ప్రస్తుతం యీబిల్లు అనవసరమని పి వెంకటేశ్వర్లు కె ఎల్ నరసింహారావు వి విశ్వేశ్వరరావుగార్లు అభిప్రాయం వెల్లడించారు

(ఎ ఎన్ ఎస్)

ఇతరులపై నిరూపించలేని ఆరోపణలు చేయరాదు

అసెంబ్లీలో స్పీకర్ రూలింగ్

హైద్రాబాద్, మార్చి 11

ఒక కులంపైగాని, ఒక వర్గంపైగాని ఏసభ్యుడూ ఆరోపణలు చేయరాదనీ అలాచేస్తే అవి సభాకార్యక్రమాల రికార్డులనుండి తొలగించబడుననీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్న రాష్ట్ర శాసనసభలో రూలింగ్ యిచ్చారు

విశాఖపట్నం జిల్లాలో ఒక గోదాముకు సంభవించిన అగ్నిప్రమాదానికి సోషలిస్టులు కారణమేనా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా మరోసభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తెచ్చిన ఫలితంగా స్పీకర్ ఈరూలింగ్ యిచ్చారు*

ఆ మాటను రికార్డులనుండి తొలగించాలని సోషలిస్టు సభ్యులుపేర్కొన్నారు

స్పీకర్ ఆ మాట పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమైనదికాదు కాని అట్టిప్రయోగాలు వాంఛనీయం కాదు

సోషలిస్టు పక్షనాయకుడు శ్రీ వి రత్న సభాపతిలేచి సభలు పత్రికలు ప్రకటించిన వార్తలు ఆధారంగా నిరూపించలేని ఆరోపణలు చేయవచ్చునా అని ప్రశ్నించారు

తగు ఆధారం లేనిదే సభ్యులు ఆరోపణలుచేయకుంటే మంచిదని ముఖ్యమంత్రి అన్నారు అయితే అన్ని విధాల వార్తలపై ఆధారపడి ఇతరుల్ని విమర్శించరాదని ఆయన న్నారు

వ్యవసాయ మంత్రి శ్రీతిమ్మారెడ్డి అంతకుముందొక ప్రశ్నకు జవాబిస్తూ గత ఆగస్టులో సాలూరులో ఒక గోదాము కాలిపోగా రు 10,000 నష్టం సంభవించినదన్నారు

(యు పి ఐ)

జనగామ వద్ద దారుణమైన దోపిడీ

వరంగల్, మార్చి 11

10 మంది సాయుధులైన దోపిడి దొంగలు జనగామ-దర్గల పైకడవల్లి గ్రామంలో 9 వ తేదీ రాత్రి పోలీసు పటేల్ శ్రీ హనుమంతరెడ్డియింటిలో పడి రు 7,000 విలువైన బంగారు, వెండి ఆభరణాల్ని అపహరించారు

ఆదొంగలలో కొందరుతాకీయాని ఫారం ధరించిఉన్నారు వారుపోలీసు పటేల్ ఇంట్లోప్రవేశించి తుపాకిచూపి ఆయన తుపాకిని యివ్వమనిఅడిగారు ఆతరువాత యింటినుండి ఆతనినిబయటకు తీసుకొనివచ్చి శ్రీ అనంతరెడ్డి అనేవాని యింటిలో పెట్టారు అనంతరెడ్డిని అంతకుముందే దొంగలు నిర్బంధించారు మరో ముగ్గురిని కూడ వారలాచేశారు వీరంతా బంధువులే ముందుగా దొంగలు స్త్రీల నగల్ని తొలగించారు ఒక ముసలి స్త్రీ ధరించిన నగల్నికూడ విడవలేదు ఆతరువాత ట్రంక్ పెట్టెలు, ఇనుపపెట్టెలపై పడినారు

పారిపోయేటప్పుడు గ్రామస్తుల్ని బెదిరించడానికి గాలిలోకి మూడు రౌండ్లు కాల్చారు దొంగలు తెలుగు ఉర్దూలను ధారాళంగా మాట్లాడటమే గాక కొంత ఇంగ్లీషు పద ప్రయోగం కూడ చేశారట

పోలీసులు ఈసమాచారం చేరగానే అక్కడికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు

(ఎ ఎన్ ఎస్)

పార్య గ్రంథాలపై అమ్మకంపన్ను

మినహాయింపుకు ప్రభుత్వ ఆలోచన

హైద్రాబాద్ మార్చి 11

అమ్మకం పన్నునుండి పాఠ్య గ్రంథాల మినహాయించే అంశాన్నిరాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడుశాసనసభలో రెవెన్యూమంత్రి కళావెంకటరావు తెలిపారు

ఐతే దిగుమతి చేసుకొనబడే పుస్తకాలకు ఈమినహాయింపు వర్తించదన్నారు

కొన్నాళ్ళక్రితం జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశంలో పాఠ్య గ్రంథాల అమ్మకం పన్నునుండి మినహాయించాలనేఅంశం చర్చకు వచ్చినదని వీరన్నారు

రాష్ట్రంలో కలరా,మశూచిల పెరుగుదల

ఖమ్మం, కరీంనగరం, నిజామాబాద్, మెదక్ జిల్లాలలో అంటువ్యాధులు లేవు

హైద్రాబాద్, మార్చి 11

1958 ఫిబ్రవరి 15 తో అంతమైన వారంలో రాష్ట్రంలో అంటువ్యాధుల ప్రబలతను గురించి ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డా॥ జి సి సుదర్శనం వాయుడుగారి కార్యాలయం జారీచేసిన ప్రకటన ప్రకారం కలరా రాష్ట్రంలో కొంతవరకూ పెరిగింది పశ్చిమ గోదావరిలో అది మరింతగా వ్యాపించినది నెల్లూరు జిల్లాలో అది అంటువ్యాధిగా మొత్తం అన్ని జిల్లాల కంటె ఎక్కువగా వ్యాపించినది నెల్లూరు జిల్లాలో 109 మందికి వ్యాధి సోకగా 25 గురు చనిపోయారు పశ్చిమ గోదావరి జిల్లాలో 64 గురికి వ్యాధి సోకగా 44 గురు చనిపోయారు గుంటూరు, కృష్ణా తూర్పు గోదావరి, కడప, మహబూబ్ నగరం జిల్లాలలోకూడ ఈ వ్యాధి ఉంది అనంతపురం చిత్తూరులలో చాల తక్కువగా ఉంది హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలతోసహా మిగిలినజిల్లాలలోఅసలుఈవ్యాధిలేనేలేదు

ఈ వారంలో మశూచికూడ చాలాబాగా వ్యాపించినది కర్నూలు జిల్లాలో మొత్తం 108 గురికి వ్యాధి సోకగా 19 గురు మరణించారు శ్రీకాకుళం జిల్లాలో 138 గురికి సోకగా 32 మంది మరణించారు విశాఖ జిల్లాలో 88 గురికి సోకగా 26 గురు మరణించారు గుంటూరు జిల్లాలో 82 గురికి సోకగా 10 మంది మరణించారు పశ్చిమ గోదావరి జిల్లాలో 66 గురికి సోకగా 13 గురు మరణించారు ఇంకా నెల్లూరు అనంతపురం కడప కృష్ణా, చిత్తూరులలో ఈ వ్యాధి తీవ్రంగానే ఉన్నది తూర్పు గోదావరి వరంగల్ ఆదిలాబాద్ నల్లగొండ, హైద్రాబాద్ జిల్లాలూ హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలోకూడ ఈ వ్యాధి ఉంది మిగిలిన జిల్లాలలో ఈ వ్యాధిలేదు

ఈ వారంలో డిప్తీరియా రోగి ఒకడు ఫీవర్ ఆసుపత్రిలో మరణించాడు ఖమ్మం కరీంనగరం నిజామాబాద్, మెదక్ జిల్లాలలో అసలు కలరా మశూచి వ్యాధులే మాత్రం లేవు

జహీరాబాద్ తాలూకాలో వివిధ గ్రామాలలో మశూచి వ్యాపించినది ఈ అంటువ్యాధిని ఎదుర్కొనడానికి ఆరోగ్య శాఖ ఉద్యోగులు ప్రయత్నిస్తున్నారు

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ

టెండరు నోటీసు

హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖకు చెందిన హుసేన్ సాగర్ పవర్ హౌస్ వద్ద నేరుగా వాగన్లలో నుండి రోజుకు 40 నుండి 60 టన్నుల వరకు బొగ్గుపొడి కొని తీసుకువెళ్ళుటకై ప్రతి సంవత్సరం జరిగే రేటు కంట్రాక్టు పద్ధతిమీద సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు నిర్దిష్టఫ



BREATHE FREELY AGAIN!

శ్వాసకు ఆటంకము గాతిరిగి ఈ పెరిపీల్చండి

ఉబ్బసము కొరకు

ELIXIR EFELIN

(ఎల్లిగిర్ ఎఫిలిన్)

ఉబ్బసము మరియు దీనికి సంబంధించిన వ్యాధులన్ని నివారణచేయుటకు అద్భుతమైన ఔషధము

ఇన్‌డొకొ రెమిడీస్

లిమిటెడ్

457, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రోడ్

బొంబాయి-4

సోల్ డిస్ట్రిబ్యూటర్స్

ఆంధ్రప్రదేశ్, మరియు బెరంగాబాద్ బీర్, ఉస్మానాబాద్ పర్భణి గుల్బర్గ రాయ్‌చూర్ & బిదర్ జిల్లాలకు

మెసర్స్ గణేశ్ ఏజన్సీస్

సుల్తాన్‌బజార్, హైదరాబాద్

6 వ సంయుక్త వారము

దీపక్ మహల్

హైదరాబాద్

శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల

Cima

మార్చి 12 13 తేదీలలో

సా॥ 2-90 గం॥ ప్రతీ కమ్యాటిని

వదినెగారి గాజులు

(తెలుగు)

అంజలి, జమున, అక్కినేని నాగేశ్వరరావు, గుర్లపు

దీపక్ మహల్ టాకీస్

(ఫోన్ 2697)

తగ్గింపు రేట్లు

హేవళంబి సం॥ ఫాల్గుణ బ॥ అష్టమి తె 4-5 శ్రేష్ఠ రా 7-47 రా వ 9-59 తె॥ 5 37 వరకు (శాలివాహన శకము 01-12-1879) 1958 మార్చి 12 బుధవారము

పదయాత్ర

"ఎవడు నడచుచుండునో, వాడు కృతయుగములో నున్నవాడని" వేదములు చెప్పుచున్నవి "కృతం సంపద్యతే చరన్"

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 మార్చి 12

బుధవారము

కాంగ్రెస్‌వాదులు- నిర్మాణాత్మక కృషి

ఈమధ్య కాంగ్రెస్ ప్రజానికి చెందిన పార్లమెంటు సభ్యులతోజరిపిన ఒక సమావేశమునందు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ గారు కాంగ్రెస్ సంస్థను దేశములో బలపరచవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించిరి సహజముగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు యిచ్చు ఆదేశమే యీ ఉద్ఘాటన, కాని కేవలము సూత్రప్రాయముగా మాత్రమే కాంగ్రెస్ అధ్యక్షులు యీ ఉద్ఘాటనను చేయలేదు ఈ సందర్భమున శ్రీ ఢేబర్ కొన్ని ముఖ్యమైన సూచనలు గావించినారు ఈ సూచనలుకూడ సాధారణముగా ప్రజలు ప్రతిదినము తమలో తాము ప్రస్తావించుకొను సంగతులే

మన దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కాంగ్రెస్ వాదులలో పూర్వపు దృఢదీక్ష, క్రమశిక్షణ, నిర్మాణాత్మక దృక్పథము కొంత సడలిపోయినవని ఒప్పుకొనక తప్పదు కాంగ్రెస్ అగ్రనాయకులు యీ విషయమై తమ ఉపన్యాసాలలో అప్పుడప్పుడు హెచ్చరికలు గావించుచునే యున్నారు. కాని యీ హెచ్చరికలవలన తృప్తికరమైన ఫలితాలు కనుపించుచున్నట్లు కానరాదు కావుననే కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ యీ విషయమై ప్రత్యేకముగా పార్లమెంటు సభ్యులతో ప్రస్తావించవలసి వచ్చినది

ఈ సమావేశములో శ్రీ ఢేబర్ యీ నాడు కాంగ్రెస్ వాదులు స్వాతంత్ర్యఫలములనుఆరగించుటయందు చూపుచున్న శ్రద్ధ, ఆకాంక్ష యీ స్వాతంత్ర్య వృక్షమునకు బలము చేకూర్చుటలో చూపుటలేదని తెలిపియున్నారు కొంచెము ఆత్మపరీక్ష గావించుకొనినచో ఇందులో చాల సత్యముకలదని వెల్లడికాగలదు విలాసముమీద, వినోదములమీద, సుఖజీవనముమీద మనకు ఆకాంక్షలు అతిశయించుచున్నవి కష్టపడి పనిజేయుట, క్రమశిక్షణతో వ్యవహరించుట, ఐకమత్యముతో ప్రయోగించుటలు మొదలైన సుగుణాలు అలవరచుకొనుటకు తగిన కృషి జరుగుటలేదని తోచుచున్నది కాంగ్రెస్ కార్యకర్తల దృక్పథములోనే ఒక విచిత్రమైన మార్పు వచ్చినట్లు గోచరించుచున్నది ఎక్కడ జూచినను అధికారమును గూర్చిన ప్రసంగాలే వినవచ్చుచున్నవి, పదవులను సంపాదించు ప్రయత్నాలే గోచరించుచున్నవి, ఇందుకు తోడుగా నిరంతరము ఎన్నికల గొడవలు, కాంగ్రెస్ వాదులను, సంస్థను ఉక్కిరిబిక్కిరి గావించుచున్నవి కాంగ్రెస్ సంస్థయెన్నికలు, శాసనసభలయెన్నికలు మ్యునిసిపాలిటీలు మొదలైన స్థానిక పరిపాలనాసంస్థల యెన్నికలు, సహకార సంస్థల యెన్నికలు, యీ యెన్నికల కొరకు జరుగు బ్రహ్మాండమైన కోలాహలము, ధన వ్యయము, తత్ఫలితముగా యేర్పడు గ్రూపులు, ముఠాలు, యీ నాడు కాంగ్రెస్‌వారిలో ఒక విచిత్ర మనస్తత్వము వ్యాపించుటకు కారణభూత మగుచున్నవి ఈ మనస్తత్వమును వదలించుకొని, నిర్మాణాత్మక దృక్పథమును అలవరచుకొనవలసియున్నది దానిపైననే కాంగ్రెస్ శ్రేయస్సు ఆధారపడియున్నది

దేశానికి స్వాతంత్ర్యము రాకపూర్వము, గాంధీ మహాత్ముని నాయకత్వమున కాంగ్రెస్ సంస్థలో నిర్మాణాత్మక కార్యక్రమానికి ప్రత్యేక ప్రాముఖ్యత లభించియుండెను స్వాతంత్ర్యము వచ్చిన తరువాత యీ నిర్మాణాత్మక కార్యక్రమానికిప్రాధాన్యత పూర్వముకన్న యెన్నియోరెట్లు అతిశయించుచున్నది దేశాభివృద్ధికొరకు బ్రహ్మాండమైన కృషి జరుగుచున్న యీ తరుణమున కాంగ్రెస్ కార్యకర్తలు, తమ కర్తవ్యమును ఇతోధిక శ్రద్ధతో నెరవేర్చవలసి యున్నది ఎన్నికలకన్న పదవులకన్న, అధికారముకన్న యీ నిర్మాణాత్మక కృషికి యెక్కువ ప్రాధాన్యత నిచ్చి, తమ బాధ్యతలను నెరవేర్చుటకు నడుము కట్టుకొని కాంగ్రెస్‌వాదులు ముందంజ వేయుటమీదనే, కాంగ్రెస్ సంస్థ భవిష్యత్తు ఆధారపడియున్నది, కాంగ్రెస్ అధ్యక్షుల ఆవేశములోని అంతరార్థము ఇదియే -

సింగరేణిబొగ్గుగనుల విస్తరణ

కేంద్రం నుండి ఆర్థిక సహాయం లభించగానే పని చేపట్టబడగలదని ముఖ్యమంత్రి

హైద్రాబాద్, మార్చి 11

సింగరేణి కాలరీస్ హాటాధనమును పెంచి తాను ఎక్కువ షేర్లను తీసుకొని మేనేజిమెంటును చేపట్ట భారత ప్రభుత్వం ఉద్దేశించినదని గాని రాష్ట్ర ప్రభుత్వం ఇట్టిఅవసరము లేదనిభావించినందున ఈ గనుల విస్తరణకు కేంద్రం నుండి ఆర్థిక సహాయాన్ని కోరినదని నేడు రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు

సింగరేణి కాలరీస్ కంపెనీలో రాష్ట్ర ప్రభుత్వమునకు అధికశేర్లు కలవు ప్రస్తుతం ఈ గనులలో సాలీనా 1 1/2 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుచున్నది భారత ప్రభుత్వం ఈ రెండవ ప్రణాళికా కాలంలో ఉత్పత్తిని రెండింతలు చేయవలసినదిగా కోరినది కేంద్రం నుండి ఈ కాలరీస్‌కు అవ్పులభించగానే గనుల విస్తరణ కార్యక్రమము చేపట్టబడగలదు అని ముఖ్యమంత్రి తెలిపారు

రాష్ట్ర ఎన్.జి.ఓ. ల వేతన పరిస్థితులు

విచారణకై పే కమిషన్‌ను నియమించాలని అభ్యర్థన

ఏలూరు మార్చి 11

తెలంగాణా లోని ఉద్యోగులతో సహా రాష్ట్ర ఎన్ జి ఓ లందరి ఉద్యోగ పరిస్థితులను వేతనముల గూర్చి విచారించుటకు పే కమిషన్‌ను నియమించాలని రాష్ట్ర ఎన్ జి ఓ ల అయిదవ మహాసభ కోరింది

గతవారం రాష్ట్ర ఎన్ జి ఓ సంఘ సభలు ఇక్కడ జరిగినవి ఈ పే కమిషన్‌ను హైకోర్టుజడ్జి అధ్యక్షతన నియమించాలని ఇందు అధికారులు, అనధికారులు గాక ఎన్ జి ఓ ల ప్రతినిధులకు గూడా ప్రాతినిధ్యం ఉండాలని కోరబడినది

ఇంకా ఎన్ జి ఓ ల సమస్యలకు సంబంధించిన మరికొన్ని తీర్మానాలు గూడా చేయబడినవి

చక్కెర ఫ్యాక్టరీల సమీపంలో రోడ్లు

నిర్మాణానికి రు 25 లక్షల మంజూరి

హైదరాబాద్, మార్చి 11

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి అధ్యక్షతలో సమావేశమై చక్కెర ఫ్యాక్టరీల సమీపంలో రోడ్లు వేయడానికి రు 20 లక్షల్ని మంజూరి చేసింది

రోడ్లకు రు 65 లక్షలు జిల్లాబోర్డు రోడ్లకు రు 25 లక్షల గ్రాంటు కేటాయించబడింది

పరిపాలనలో సమర్థత పొదుపుసాధన

ప్రభుత్వం తగుచర్యల తీసుకొంటున్నదని ముఖ్యమంత్రి

హైద్రాబాద్ మార్చి 11

పరిపాలనలో సమర్థతను పెంచుటకు, పొదుపుకు ప్రభుత్వంపలుచర్యలతీసుకొంటున్నదనిముఖ్యమంత్రి ఎన్ సంజీవరెడ్డినేడుఅసెంబ్లీలో ప్రకటించారు

నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో వీరుప్రభుత్వంఎకానమికమిటీ విపారసుల పరిశీలిస్తున్నదని తెలిపారు ఈ కమిటీ పరిపాలనా వ్యవస్థ పునర్నిర్మాణానికై కొన్నిసూచనల చేసినది వివిధశాఖలలోని మిగులు ఉద్యోగులను తగ్గించుట, ప్రయాణ భత్యములో పొదుపు ఇంకా తదితర అంశాల నిచేదించినది ఈ కమిటీ రిపోర్టును మంత్రివర్గ ఉపసంఘ మొకటి పరిశీలిస్తున్నది

మిగులుగా కనిపించే శాస్త్రీకరణ ఉద్యోగులు మాత్రమే తొలగింపబడగలరని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో చేయబడిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు

రిట్రెంచిమెంట్ వల్ల సమర్థత కుంటుపడదా అని ప్రశ్నించగా ఉద్యోగుల సంఖ్యపై సమర్థత ఆధారపడదని అవసరమైన దానికన్నా ఎక్కువమంది ఉద్యోగులుండటంవల్ల నష్టం ఎక్కువని అన్నారు ముఖ్యమంత్రి

పిటీషన్ కొట్టివేత

కొత్తఢిల్లీ మార్చి 11

హైద్రాబాద్‌కు చెందిన డాక్టర్ భీమ్ శ్రీనివాస్ రశ్మాలంకార్ తమను ప్రివెంటివ్ డిటెన్షన్‌లో ఉంచడంపై పెట్టుకొన్న పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసినది

రాష్ట్రాలలో గ్రామీణ వైద్యుతీకరణ

న్యూఢిల్లీ మార్చి 11

ఉద్యోగావకాశాల అభివృద్ధి నిమిత్తం రూపొందించబడిన విద్యుత్సౌకర్యాల విస్తరణ కార్యక్రమం కింద 1956-57 లో గ్రామీణవైద్యుతీకరణకు గాను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు 409 78 లక్షల రూపాయలు ఋణంగా మంజూరు చేయబడిందని 1956-57లో సుమారు 2500 గ్రామాలకువిద్యుత్సౌకర్యాలుకల్పించబడ్డాయనీ, ఇందులో 12 గ్రామాలు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకుచెందినవనీ నీటివనరులు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ లోక్‌సభలో శ్రీ ఝులాన్ సింహా ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు

శ్రీ అల్లూరి ఆరోగ్యం

హైద్రాబాద్ మార్చి 11

ఎర్రగూడ ఆస్పత్రిలో ఆరోగ్యాన్ని పుంజుకొంటున్న ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రాజు ఈ నెలాఖరులోగా డిస్ ఛార్జి చేయబడగలరు అయినామూడునెలల వరకు విశ్రాంతిని తీసుకొనవలసినదిగా డాక్టర్లు వీరికి సలహా ఇచ్చారట

20 వేల మందికి ఒకేఒక గోరీ!

వార్సా మార్చి 11

జర్మనీనాజీలపాల్పడి ద్వితీయ ప్రపంచ యుద్ధంలో మృతి చెందిన 20 000 మందిమృతదేహాలు ఉంచబడిన పెద్ద స్మశాన వాటిక ఒకటి పశ్చిమ పోలండ్‌లోని జగన్‌లో బయల్పడినట్లు పోలిష్ వార్తాసంస్థ 'పాప్" నిన్న పేర్కొన్నది

అందులో ఫ్రెంచి బ్రిటిష్, బెల్జియన్, సోవియట్, యుగోస్లేవియా పైనికులు వ్రాసిన గోరీని జగన్ ప్రజలు చాలపవిత్రంగా చూస్తున్నారు

చంబా జిల్లాలో ఖనిజ జలాల ఊటలు

న్యూఢిల్లీ మార్చి 11

చంబా జిల్లాలో పాంగీ ప్రాంతములో ఖనిజ జలాల ఊటలు ఉన్నాయనీ, అయితే వాటిలో అభ్రకం కలిసి ఉన్నదో లేదో తెలియదనీ కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి, శ్రీ డి పి కర్మార్కర్ లోక్‌సభలో శ్రీ నరమ్ దేవ్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు

అభ్రకం కలిసిన ఖనిజ జలాలను ఉపయోగించడం ద్వారా తయారోగాన్ని కుదర్చవచ్చు ననడానికికూడా సాత్యంలేదని మంత్రి అన్నారు

ఆ ఊటలలో లభించే ఖనిజ జలాలను రాసాయనికంగా విశ్లేషించి, వాటి ధర్మాలను తెలుసుకునేందుకు కృషిజరుగుతోందని కూడా ఆరోగ్య మంత్రి, తన సమాధానంలో వివరించారు

వరంగల్ నగరాభివృద్ధి పట్ల శ్రద్ధ వహించాలి

ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు మార్చి 11

వరంగల్లు నగరం యొక్క విస్తీర్ణం దాదాపు 12 చదరపు మైళ్ళు యీ పన్నెండుమైళ్ళ కొంతవరకు సిమెంటు రోడు మెటల్ రోడు, మరియు కచ్చా రోడ్లతో కూడియున్నది భాజీపేట నుండి వరంగల్లుకు నగరమధ్యంలో నుండి రైల్వేరోడ్డు యున్నది ముఖ్యంగా యీ రోడ్డు ఖమ్మం బస్సురోడ్డును క్రాస్‌చేయటం మూలాన మైలు 207/ 10-11చోట ఒకగేటు ఏర్పాటు చేయబడినది రైల్వేరోడ్డు నిర్మాణ కాలంనుండియే యీగేటు ఉన్నా ఆసమయంలో గేటు అవతలి ప్రక్కన పట్టాలేకుండుటవల్ల అంతగా ప్రమాదాలుకాని - ప్రజలకు ఇబ్బందికానీ జరుగకుండెను

పోలీసుచర్య తదనంతరం వరంగల్లు నగరం చాలా అభివృద్ధి గాంచినదనుటలో సమాత్రం సందేహంలేదు పైగా దేశం మొత్తంలో వేరుసెనగ మార్కెట్టుగా వాలుగో స్థానంలభించిన కారణంగా, ఖమ్మం సూర్యాపేట, మహబూబాబాద్, కరీంనగరంమరియుజిల్లా అన్నిమూలలనుండి పరుకులు, ధానాదులు మార్కెటుకు బండ్లమీద తేబడుతున్నవి మార్కెటు రైల్వేలైనుకు ఇవతలి భాగంలో యుండుటవల్ల ప్రతి నిత్యమూ వచ్చే దాదాపు 8వేలగ్రామ బండ్లు యీ గేటుదాటి మార్కెట్టుకు రావలసి వస్తున్నది

మిల్లులన్నీ - నూనె- లియ్యం మరయంత్రాలు గేటు అవతలి భాగంలో యుండటంవల్ల తిరిగి మార్కెటునుండి యీ బండ్లు గేటుదాటి పోవలసివచ్చుచున్నది బండ్లేకాక వ్యాపారస్తులు వారి గుమాస్తాలుకూడా యీ గేటు గుండా పోవాలి

అజంజాహి మిల్లులో పనిచేసే దాదాపు 2వేల మంది కార్మికులు (కార్మికురాండ్రు), రంగశాయిపేట వరంగల్లు పోర్టువారు యీగేటు దాటి మిల్లుకు వెళ్ళవలెను

మైలు నం 207/ 10-11వద్ద గత కొద్దిరోజులక్రితం ఉదయం ఎక్స్‌ప్రెస్‌కు ఒకబండి ఢీకొన్న కారణంగా బండితోలే అతను మరియు ఎడ్లు మరణించినది పాఠకులకు విదితమే వీటన్నింటినీ రూపు మాపుటకుగాను వరంగల్లు స్టేషన్ అభివృద్ధికిగాను గత కొద్దిరోజుల క్రితం వరంగల్లు స్టేషన్ అభివృద్ధి సంఘం, వరంగల్లు గేటువద్ద అండర్ బ్రిడ్జి కట్టుట చాలా అవసరమని రాష్ట్ర-కేంద్ర అధికారులకు విన్నవించుకున్నది రైల్వేల చీఫ్ ఇంజనీరు (బొంబాయి) గారికి యీగేటు నిర్మాణం ఎంతో అవసరమని, వరంగల్లు స్టేషన్‌పై నీడకొరకు (కవరు) కప్పు వేయాలనీ ఎండాకాలం వస్తున్నది కనుక నీటి సరఫరాకై తగిన ఏర్పాట్లు గావించాలని అభ్యర్థించింది కాని యీ అభ్యర్థనలన్నీ పట్టాగానే పోయినట్లు మా విలేఖరికి శ్రీ చెనిశెట్టి చంద్రశేఖరం, (కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు) తెల్పినారు

ప్రజావసరాలను పురస్కరించుకొని, ప్రజల జీవితములను కాపాడుటకొరకై, మహబూబాబాద్ యం పి శ్రీ ఇటికాల మధుసూదన్ రావుగారు, యీ విషయంలో కేంద్ర రైల్వేబోర్డు వారికి వరంగల్లు రైల్వేగేటువద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం ఎంతైనా అవసరమని వెంటనేదానికి తగిన చర్యలు తీసుకొనవలెనని కోరినారు కాని రైల్వేల బోర్డు కార్యదర్శి లేఖ ప్రకారం, రైల్వేశాఖ బ్రిడ్జి నిర్మాణం ఖర్చులవరకు పెట్టుకుంటుందే కాని మిగతా రోడ్డువగైరా ఖర్చులు మునిసిపాలిటీ కాని లేక రాష్ట్ర ప్రభుత్వం కాని వారి భాగమును భరించాల్సి యుంటుందని తెల్పినారు రైల్వే కేబుల్సు మొదలగునవి భరించాల్సి యుంటుందన్నారు టూడా

యీ విషయంలో ఆరోడ్డు పి డబ్లు డి క్రిందయున్న కారణంగా పురపాలక సంఘం యీ విషయంలో ఎలాంటి చర్య తీసుకొనటంలేదు పి డబ్ల్యు డి అంతకంటే తీసుకొనటంలే రోజూ నడిచే రైలుబండ్లసంఖ్య పెరగటం మూలాన దినమునకు అరుగంటలు ప్రజలు గేటుకు రెండు వైపులా ఆగవలసి వచ్చుచున్నది

వరంగల్లు స్టేషన్ చాలా పెద్దది సంవత్సరమునకు ఒక లక్షా యిరువది వేల రూపాయలు (ప్యాసింజర్లనుండి) ప్రయాణీకులనుండి ఒక లక్షా యాభైవేలు సరుకుల ఎగుమతులనుండి రైల్వేకు అందనీ యున్నది అటువంటప్పుడు వరంగల్లు స్టేషన్ అభివృద్ధి ఎందుకు జాప్యం చేయబడుతున్నదో అర్థం కావటంలేదు

కాబట్టి వరంగల్లు గేటు నిర్మాణములో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు గైకొనాలనీ బోర్డు కార్యదర్శి లేఖ ప్రకారం ఎవరు ఎంతఖర్చు భరించాలో నిర్ణయించుకొని వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవాలనీ- ప్రజలు అభ్యర్థించుచున్నారు

రోటరీ అసెంబ్లీ సమావేశం

వరంగల్లులో వచ్చే మే 8-4 తేదీలలో రోటరీ అసెంబ్లీ సమావేశము జరుగనున్నట్లు వరంగల్లు రోటరీక్లబ్బు వారు ప్రకటించారు

యీ అసెంబ్లీ సమావేశమునకు దాదాపు 150 మంది ప్రతినిధులు రానున్నట్లుకూడా తెలుస్తున్నది యీ సమావేశములో రెండురోజులు ప్రపంచశాంతి మొదలగు విషయాలపై చర్చించగలరట

కాజీపేటలో జరిగే యీ సమావేశానికి శ్రీ దత్ 315 జిల్లా గౌర్నర్ అధ్యక్షత వహించగలరు

రాష్ట్రపతికి కంటి ఆపరేషన్

న్యూఢిల్లీ మార్చి 10

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు మొన్న ఎడమకన్నులోపార ఆపరేట్ చేయబడినది పాట్నా మెడికల్ కాలేజి మాజీ ప్రిన్సిపాల్ డా॥ జి రాంధూశాస్త్రి చికిత్స జరిపారు కుడి కన్నులో పొరకు ఒక పదాది క్రితమే ఆపరేషన్ జరిగింది

షేక్ అబ్దుల్లాలో పెరిగిన నిరాశా, నిస్పృహలు

ఇప్పుడిక సహచరులతో రహస్య చర్చలు

శ్రీనగర్, మార్చి 11

షేక్ అబ్దుల్లా గత జనవరి 8 వ తేదీన కుదీ జైలునుండి విడుదల అయిన నాటి నుండీ భారత దేశానికీ, బక్షీగులాం అహ్మద్‌కి వ్యతిరేకంగా అనేక ప్రసంగాలను చేసి యిప్పుడు ముందు కార్యక్రమంపై తనసహచరులతో రహస్య చర్చలకు దిగాడు

కాశ్మీర్ లోయలోని మూడు జిల్లాలలో ఊరేగింపులు, బహిరంగ సభలు నిషేధించబడినవి షేక్ అబ్దుల్లా ఆ నిషేధాజ్ఞను ధిక్కరించి అరెస్టు అవుతారో, పరిస్థితి వేచి చూస్తారో అంతగా తెలియడం లేదు రాష్ట్ర శాసనాలను లేక రాజ్యాంగాన్ని ధిక్కరించే వారిని తేలిగ్గా విడిచిపెట్టేది లేదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహ్మద్ గత వారములో రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు

షేక్ అబ్దుల్లా యింతవరకూ కాశ్మీర్ భవిష్యత్తుని నిర్ణయించడానికి సత్వరం ప్లెబిసైట్‌ను జరిపించాలని కోరుతూ వచ్చాడు కాని మొన్న శుక్రవారంనాడు ఆయన ఇండియా, పాకిస్తాన్, కాశ్మీర్ ప్రతినిధులు సమావేశ మవ్వాలని సూచించాడు కాశ్మీర్ ప్రధాని ఈ వైఖరి ఆయన దృక్పథంలో మార్పును సూచిస్తున్నదని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు ఆయనలో నిస్పృహా, నిరాశలు ద్యోతక మవుతున్నవని వారు వ్యాఖ్యానిస్తున్నారు

విదేశాలకు భారతఫిల్ముల ఎగుమతి

డా॥ కేస్కార్ వివరణ

న్యూఢిల్లీ మార్చి 11

భారతీయ ఫిల్ముల్ని యితర దేశాలకు ఎగుమతి చేసేందుకు తీసుకోవలసిన చర్యల్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి డా॥ కేస్కార్ నేడు ప్రశ్నోత్తరాల సమయంలో రాజ్యసభలో వెల్లడించారు

భారతదేశంనుండి ఫిల్ముల ఎగుమతి విదేశీ ఫిల్ముల దిగుమతిని గురించి అనేక ప్రశ్నలు అడగబడినవి యువకుల శీలంపై చెడు ప్రభావాన్ని వేసే విదేశీ ఫిల్ముల దిగుమతిని నిషేధించరాదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా సమాచార శాఖామంత్రి శ్రీ రాజగోపాలన్ సమాధానమిస్తూ సెన్సార్ బోర్డు ఫిల్ముల్లోని అన్ని అంశాలూ పరిశీలించియే దానిని అమోదిస్తుందని అన్నారు ఈ అంశాన్ని వాణిజ్య పరిశ్రమల శాఖ పరిశీలిస్తుందన్నారు

దిగుమతులలోని ఆర్థిక, వ్యాపార సంబంధమైన అంశాల్ని గమనించవలసి యున్న వాణిజ్య పరిశ్రమల శాఖయే ఫిల్ముల దిగుమతి అంశాల్ని పరిశీలిస్తుందని డా॥ కేస్కార్ అన్నారు అయితే ఫిల్ముల మంచి చెడ్డల్ని తన శాఖయే నిర్ణయిస్తుందన్నారు

ఫిల్ముల్ని ముఖ్యంగా పాకిస్తాన్‌కు ఎక్కువగా ఎగుమతి చేసేందుకు ఎట్టి చర్యలు గైకొనబడుతున్నవని ప్రశ్నించగా ఫిల్ముల ఎగుమతి వివిధప్రైవేట్ ప్రొడ్యూసర్లకు సంబంధించినదని డా॥ కేస్కార్ అన్నారు ప్రభుత్వం ఈవిషయమై తీసుకోవలసిన చర్యల్ని గురించి ఆలోచిస్తున్నది అయితేఅంతిమనిర్ణయ మేదీ గైకొనబడలేదు

దేశంలో ఎద్దులబండ్లు

ఒకకోటి ఉన్నాయని అంచనా

కొత్తఢిల్లీ, మార్చి 11

నమ్మండి నమ్మకపోండి దేశంలో ఒకకోటి ఎద్దులబండ్లు ఉన్నాయి వీనిపైరు 75 కోట్లు పెట్టుబడి పెట్టబడినది

ఈవిషయం నిన్న లోకసభలో వెల్లడి చేయబడినది

ఇంజక్షన్ల మత్తులో ప్రముఖ డాక్టర్ మృతి

హైద్రాబాద్, మార్చి 11

ప్రభుత్వ విక్టోరియా జనానా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ శ్రీమతి ఎ మదన్ మార్ఫియా విషం వలన గతరాత్రి చనిపోయింది

ఆమె శుక్రవారం రాత్రి ఎక్కువగా మార్ఫియా ఇంజక్షన్లను తీసుకొన్నట్లు చెప్పబడుతున్నది, అప్పటి నుండీ ఆమె అమత్తులో పళ్ళుతెలియని స్థితిలోపడి ఉన్నది

ప్రముఖ జనరల్ సర్జన్ స్త్రీల రోగాల చికిత్సచేసే నిపుణులలో డా॥ మదన్ ఒకరుగా ఖ్యాతిగాంచినది

(యు పి ఐ)

ఇంకా 'సతి' కొనసాగుతూనేఉంది

జైపూర్ మార్చి 11

ఆలోర్ జిల్లా కాలి గ్రామం నుండి ఒక రాజపుత్ర స్త్రీ సతీ సహగమనం' వార్త నేడిక్కడ తెలియవచ్చింది

కిషోర్ సింగ్ అనేవాని కుమారుడు సావంత్ సింగ్ హోలీ రోజు మధ్యాహ్నం చనిపోయాడు అతనిదేహాన్ని సాయంత్రం అంత్యక్రియలకై తీసుకొని వెళ్ళారు సావంత్‌సింగ్ భార్య ఎవరూచూడకుండా అక్కడకు వెళ్ళి భర్త మృతదేహానికి నిప్పంటించిన తరువాత అందులో పడింది

పోలీసులకు సమాచారంవెంటనే అందజేయబడింది వారు వచ్చేలోగాఆమెకాలిపోయింది

(యు పి ఐ)

మానవునిచే వాతావరణం కంట్రోలు?

త్వరలో సంభవమట

బాల్టిమోర్, మార్చి 11

వచ్చే కొద్ది సంవత్సరాలలో మానవుడువాతావరణాన్ని కంట్రోలు చేయగలడనీ, కొన్నిరకాల కేన్సర్ వ్యాధులను నివారించగలడనీ, కృత్రిమ జీవితాన్ని సృష్టించగలడనీ, చంద్రమండలానికి రాకెట్‌ను పంపగలడనీ మొన్న ముగ్గురు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు జోస్యం చెప్పారు

జాన్ హాప్‌కిన్స్ విశ్వవిద్యాలయానికి చెందిన ఈ ప్రొఫెసర్లు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఈ అంశాలను వివరించారు వారి పేర్లు డా॥ విలియం మెక్ ఎల్ రాయ్, డా॥ ఫ్రాన్సిస్ క్లార్క్, డా॥ డేవిస్ కారిట్

నగరంలో సబ్బుఉత్పత్తి యూనిట్ల ఏర్పాటు

గృహ పరిశ్రమల అసోసియేషన్‌చే

హైద్రాబాద్ మార్చి 11

ఆంధ్రప్రదేశ్ గృహపరిశ్రమల అసోసియేషన్ తన నిరుద్యోగ నివారణా పథకాన్ని అమలుపరించి త్వరలో హైద్రాబాద్ నగరంలో 20 కుటుంబ సబ్బు ఉత్పత్తి యూనిట్లను ఏర్పరచగలదు

మార్చి 15 వ తేదీన కొత్త యూనిట్‌కు పరిశ్రమల మంత్రి అనగాని భగవంతరావు ప్రారంభోత్సవం చేస్తారు ఇది హుసేనీ ఆలమ్‌లో ఏర్పరచబడుచున్నది ఇంకా ఇక్కడ ఏడు యూనిట్లు ఏర్పరచబడి మిగతావి నగరపు ఇతర భాగాలలో ఏర్పరచబడుతవి

కమ్యూనిటీ ప్రాజెక్టులు, ఎన్.ఇ.ఎస్. బ్లాకులు

పరిపాలన ప్రజాస్వామిక వికేంద్రీకరణ చేయబడినదని ప్లానింగ్ మంత్రి

హైద్రాబాద్ మార్చి 1

కమ్యూనిటీ ప్రాజెక్టులు ఎన్ ఇ ఎస్ బ్లాకులగూర్చి ప్రభుత్వం బల్వంతరాయ్ మెహతా కమిటి సిఫారసులకు సాధార అంగీకారాన్ని తెలిపినదని నేడు రాష్ట్ర శాసన సభలో ప్లానింగ్ మంత్రి వి బి రాజు తెలిపారు

ఈ సిఫారసులను అనుసరించి ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్ ప్రజాస్వామిక వికేంద్రీకరణ చేయబడినది ప్రయోగాత్మక చర్యగా జిల్లాకు ఒకటిచొప్పున 20 బ్లాక్ కౌన్సిళ్ళు ఏర్పరచబడినవి

ఈ కౌన్సిళ్ళు శాశ్వతమైనవేనా? అని అడుగగా ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించుటకు శాఖాధిపతులతో కూడిన ఒక అధికార కమిటిని వేసినదన్నారు

ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

సత్వర నిరోధానికి రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

కొత్తఢిల్లీ, మార్చి 11

ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొన్నవారిని త్వరితగతిన తొలగించుటకు తగు ఉద్యోగుల ఏర్పరచుటకు ఒక బిల్లు నేడు రాజ్యసభలో ప్రతిపాదింపబడినది 1950 సంవత్సరపు పబ్లిక్ ప్రమిసెస్ ఎవిక్షన్ చట్టంలో వేరదంటూ అది రాజ్యాంగానికి వ్యతిరేకమని కొన్ని కోర్టులు తీర్పు ఇచ్చి ఉన్నందున దానిలోని లోపాలు తొలగించుటకు ఈబిల్లుప్రతిపాదింపబడినది

1958-59 సం॥ మీ అదృష్టము

మీ అడ్రసు గల పోస్టుకార్డులో ఒక పుష్పముపేరు వ్రాసి పంపించండి రు 1/4/- అధికముగా పంపినయెడల 12 మాసములలో జరుగు పూర్తి వివరములు వ్యాపారములో లాభనష్టములు సర్వీసులో మార్పులు ఉన్నతపదవి, పుట్టుక వివాహము సంతోషప్రదమైన విషయములు మీ రాసులవల్ల కలుగు దోషములకు సూచనలు మున్నగు వివరములు తెలుపబడును ఒక పర్యాయము చూచిన మీకే తెలియును

MAHAMUNI JYOTISH ASHRAM
(G P H) Faridabad PB



అయిటుమెంటు - లోషను

తామర ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స తయారు చేసినది

జోన్ కెమికల్ కంపెని
బొంబాయి- 4



128, దాదాసాహెబ్ ఫాల్కేరోడ్, దాదర్ బొంబాయి- 14

రు. 15,000/- ఉచితము

తులము బంగారము అమృత్‌సర్ లో రు. 2-8-0.

ఈ బంగారము గీటురాయిపై నిజమైన బంగారపుగీతలను చూపించును బంగారమువలెనే కరిగి దానిని మించి యుండును అన్నివిధములైన నగలు తయారుచేయవచ్చును గొప్ప అనుభవజ్ఞులైన నగల పర్తకులు సయితము దీనిని గుర్తించలేరు మార్కెటులో ప్రఖ్యాతికొఱకు దీనిని తులము రు 2-8-0, 8 తులములు రు 7-0-(, 6 తులములు రు 18/-, 15 తులములు రు 30/- వరకు నిర్ణయించబడినవి నేడే తమ ఆర్డర్లను పంపి వివాహములు పండుగలకు మీ అభిరుచికి తగిన నగలకొఱకు తప్పక వాడండి నకిలీ బంగారమని ఋజువు చేసినవారికి రు 15 000/- బహుమతి ఇవ్వబడును

PRADHAN KARYALYA
P B 75 [D-148] Amritsar

అద్భుతమైన 8 వ వారము

విజయ గోపాల్ ప్రొడక్షన్స్

గంగా - గౌరీ - సంవాదమ్

(తెలుగు)

జానకి, కృష్ణకుమారి, నాగయ్య, సి హెచ్ నారాయణరావు

రహత్ & రిగల్
హైదరాబాద్ ఖైరతాబాద్

రామాటాకీస్ (చౌదరి) వరంగల్.

(Cima) పూర్ణ రిలీజ్

రేడియో

హైదరాబాద్

గురువారం, మార్చి 13

405 4 మీటర్లు (740 కిలోసైకి)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా 7-30 వి ఎస్ అనంతరావు వీణ, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 సుగమ్ సంగీత్ (భ), 9-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 రాగరీ (భ) 12-50 మ-వా 1-00 మహిళా మండలి (మద్రాసునుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 ప్రాచీన ఆంధ్రవచన వాఙ్మయము వైకవుల గద్య వాఙ్మయము ప్రసంగము డాక్టర్ దివాకర్ల వేంకటావధాని 7-45 రాగం తానం పల్లవి (మద్రాసునుండి రిలే) 8-15 రేడియో న్యూస్ రీల్ 8-30 విరామ సంగీతం, 8-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-50 తె,వరలక్ష్మి గీతావళి, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే 10-15 ప్రకటింపబడును 10-30 ప్రసారసమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసైకి)

ఉ॥ 6-30 శుభోదయం (ఎ రి) 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తి రంజని 7-00 తె-వా 7-15 టి ఆర్ సుబ్రహ్మణ్యం (ఎ రి) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15హిం-వా 8-30ప్రసారసమాప్తి

మ॥ 1-00 మహిళా మండలి (మద్రాస్ నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీత్ (భ) 1-40 హిం వా 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-0 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30ప్రాచీనఆంధ్రవచనవాఙ్మయము వైకవుల గద్య వాఙ్మయము ప్రసంగము (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8-30 రేడియో న్యూస్ రీల్ 8 40 ఫిల్మ్ గీతాలు (భ) 9-00 అం-వా 9-15 సుగమ్ సంగీత్ విలక్ష్మి 9-30 ఢిల్లీనుండిరిలే 10-15 ప్రకటింపబడును 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

రాష్ట్రంలో రైస్ మిలులను మూసివేతకు నిర్ణయం

గుంటూరుజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శివివరణ

తెనాలి మార్చి 11

మార్చి 5వ తేదీన విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో ఏప్రిల్ 5 నుండి మిల్లులన్నీ మూసివేయుటకు నిర్ణయం తీసుకొనబడింది గుంటూరుజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె రోశయ్య యీ విషయమై ఇలా వివరిస్తున్నారు

ఈ నిర్ణయం కొద్దిమంది వ్యక్తుల ప్రోద్బలంతో జరిగినదికాక అందరి మనస్సులలోని ఆలోచనలకు ప్రతిబింబమై యుండుట గమనార్హం ప్రజాస్వామిక పరిపాలనలో ప్రజావాణికివిలువుండాలి- అహారపదార్థాలు తరుగుగా యున్న ఈ స్థితిలో మిల్లులు ఆడకపోతే రాగల పరిణామాలకు రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది

ఆంధ్రప్రదేశ్‌లోని రైస్‌మిల్లర్లందరూ తాము మిల్లులను ఎందుకని మూసివేయుచున్నది స్పష్టంగా ప్రజలకెరుకపరచుటకై తమతమ ప్రాంతాలలో బహిరంగసభలు సమావేశములు జరుపాలని కోరుతున్నాను ప్రభుత్వ టర్నోవరుల తయారీ విధానమును నిరసిస్తూ తీర్మానములు చేయవలసిందిగా కూడ కోరుచున్నాను

హైదరాబాద్‌లో గానుగనూనె సప్తాహం

పరిశ్రమలమంత్రి భగవంతరావుచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 11

సహకార సంఘాలుగా ఏర్పడిన గ్రామ పరిశ్రమలు వాని ఉత్పత్తుల ధరల విషయంలో మిల్లులతో పోటీ చేయవచ్చునని ఇక్కడ గానుగనూనె సప్తాహమునకు ప్రారంభోత్సవంచేస్తూ పరిశ్రమలు ధర్మదాయమంత్రి అనగాని భగవంతరావు పేర్కొన్నారు గ్రామ గానుగలు నూనెమిల్లులు ఒకదాని సమస్యల ఒకటి అర్థంచేసుకొన్న సహజీవనాన్ని నెరపవచ్చునని కల్తీలేని ఉత్పత్తుల ద్వారా గానుగలు మిల్లుల కన్నా అభివృద్ధి చెందే అవకాశాన్ని కలిగి ఉన్నాయని శ్రీ భగవంతరావు అభిప్రాయ పడినారు

ఇప్పుడు గానుగనూనె సప్తాహం దేశవ్యాప్తంగా జరుపబడుచున్నది హైదరాబాదులో దీనిని తేలీ పారిశ్రామిక సహకారసంఘం జరుపుచున్నది

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ కాళేశ్వరరావు గ్రామ పరిశ్రమల అభివృద్ధి నిరుద్యోగ నివారణకు దోహదకారి కాగలదన్నారు

ఇంకా డాక్టర్ ఆర్ వి రావు పరిశ్రమల జాయంట్ డైరెక్టర్ గూడా ప్రసంగించారు

గ్రామ నూనెపరిశ్రమ అసిస్టెంట్ ఆర్గనైజర్ ఎస్ చంద్రమౌళి అతిథుల అహ్వానించారు

ఆంధ్రప్రదేశ్ రవాణా సలహా సంఘం

హైదరాబాద్, మార్చి 11

ఆంధ్రప్రదేశ్‌కు దిగువ పేర్కొన్న అధికారులతో రవాణా సలహాసంఘం స్థాపించబడినట్లుప్రభుత్వం ప్రకటించింది

1 అటవీశాఖ చీఫ్ కన్సర్వేటర్ అధ్యక్షుడు

2 డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు సభ్యుడు

3 అటవీశాఖ చీఫ్ కన్సర్వేటర్ చే పేర్కొనబడు ఆదేశాఖకు చెందిన ఒక గెజిటెడ్ అధికారి కార్యదర్శి

వాగన్ల సప్లయి సరిపడినంతగా లేనందున రాష్ట్రంలోనిఅడవులకంట్రాక్టర్లు తమ సరుకును విడుదల చేసుకొనుటలో పడుతున్న యిబ్బందులకు నివారణోపాయములనుగూర్చి పరిశీలించటమే యీ సంఘంయొక్క ప్రధానమైనవిధి బీడీ ఆకులు కలపవగైరా అటవీ సామగ్రి రవాణాకై రైల్వే వాగన్లనుసమకూర్చుకొనుటలోకలుగుతున్న యిబ్బందులను నివారించటానికి ఏ ఏ పద్ధతులు ఆచరణయోగ్యమైనవో యీ సంఘంవారు ప్రభుత్వానికి సలహాయిస్తారు ఈ సంఘం కాల పరిమితి 3 సంవత్సరాలు

రిజిస్ట్రేషన్ రద్దు

హైదరాబాద్, మార్చి 11

దిగువ పేర్కొన్న యూనియన్లు 10-2-1958 నుండి తమ అస్తిత్వాన్ని కోల్పోయినవి భారత ట్రేడ్ యూనియన్లచట్టం క్రింద వాటి రిజిస్ట్రేషను రద్దుచేయబడింది

1 విజయాకార్డు బోర్డు వర్కర్స్ యూనియన్, హైదరాబాద్ రిజిస్ట్రేషన్ నెం 33 రు,

2 చీకోటి వీరన్న వర్కర్స్‌యూనియన్ రిజిస్ట్రేషన్ నెం 22 రు

19వ జాతీయ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

16న ఆంధ్రప్రదేశ్ టీము ఎన్నిక

హైదరాబాద్, మార్చి 11

కొత్తఢిల్లీలో మార్చి 27వ తేదీన జరుగనున్న అఖిలభారత 19వసైక్లింగ్ ఛాంపియన్‌ఎప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు ఎన్నిక మార్చి 16నజరుగుతుంది

110 మైళ్ళ సైకిల్ పరుగుపై ఆంధ్రప్రదేశ్ జట్టు ఎన్నిక జరుగుతుంది

16 ఏండ్లలోపువారు ఈ పోటీలో పాల్గొన అవర్హులు పోటీలో పాల్గొన దలచినవారుతమ పేర్లను ఆంధ్రప్రదేశ్ సైక్లిస్టుల అసోసియేషన్ క్లాక్‌టవర్ ఫతేమైదాన్ వద్ద ఈ నెల 15 లోగా నమోదు చేయించు నవలెను

షాపు పనివారల అభ్యర్థనలు

గవర్నర్‌కు మెమోరాండం

హైదరాబాద్, మార్చి 11

ఆంధ్రప్రదేశ్ పావుపనివారల శరపున 7 గురు పక్షులుగల ప్రతినిధివర్గం నిన్న గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌ను కలసి పనివారల అభ్యర్థనలపై ఒక మెమోరాండంను సమర్పించారు

రాష్ట్రంలోగలవివిధచట్టాలుఅక్రమమైనవని ఆ మెమోరాండంలో పేర్కొనబడింది మొత్తంరాష్ట్రంలోని పావుపని వారందరికీ ప్రభుత్వం ఒకే విధమైన నియమాలను రూపొందించాలని వారు అభ్యర్థించారు కార్మికప్రజలు పురోగమించడంలో తమ సహకారాన్ని వ్యాపింపుడుగా గవర్నర్‌ను ప్రతినిధివర్గ సభ్యులు కోరారు

హత్య సందర్భంగా ఆరుగురి అరెస్టు

హైదరాబాద్, మార్చి 11

అమీర్‌పేట మిడిల్ స్కూలు హెడ్మాస్టర్ హిదాయతుల్లాఖాన్ హత్య సందర్భంలో నగరపోలీసు ఇంతవరకు ఆరుగురిని అరెస్టుచేసినది

ఈతను 28వ తేదీన పాఠశాలలో పనిచేయుచుండగా కొందరు ఆతన్ని కారులో ఎక్కించుకొని తీసుకొని వెళ్ళారు అప్పుడు ఆతనివద్దకు 2వేల వరకు ఉండెను పోలీసులు తర్వాత ఈతని శవాన్ని హిమాయత్‌నగర్ సమీపంలో త్రవ్వితీశారు

ప్రభుత్వోద్యోగుల విచారణ ట్రిబ్యునల్

హైదరాబాద్, మార్చి 11

1950 సం పు హైదరాబాద్ పబ్లిక్ సర్వెంట్స్ విచారణట్రిబ్యునల్ నిబంధనలలో దిగువ సవరణలు చేయబడినవి ఈసవరణలు 15-1-1957 నుండిఅమలులోనికి వచ్చినట్లు పరిగణింపబడగలదు

ఆ నిబంధనలో

1 3వ నిబంధనకు బదులుగా దిగువ నిబంధన చేర్చాలి

2 నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంబంధించిన కేసులను ప్రభుత్వంచట్టంలోని 4వ సెక్షనుక్రింద విచారణట్రిబ్యునల్ కు నివేదించవలసిన అవసరం లేదు

3 6వ నిబంధనలో 1వ ఉప నిబంధనలో దిగువ మాటలు తీసివేయాలి

ఏపరిస్థితిలోనైనా అపెక్సు యొక్క హోదా ఒక గెజిటెడ్ అధికారి లేదా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారి హోదాకంటే తగ్గిస్తుండరాదు

ట్రేడ్ యూనియన్లు

హైదరాబాద్, మార్చి 11

గుంతకల్లు విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం 1926 సం పు భారత ట్రేడ్ యూనియన్ల చట్టంక్రింద రిజిస్టరుచేయబడింది అధ్యక్షుడు శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి కార్యదర్శి శ్రీ డి యిమాంసాహెబ్ విజయనగరంమున్సిపల్ కార్మికుల యూనియన్ కూడా రిజిస్టరుచేయబడింది అధ్యక్షుడు శ్రీ జె వి కె వల్లభరావు కార్యదర్శి శ్రీ డి మృత్యుంజయరావు ధవళేశ్వరంలోని కాకింగ్ వర్కర్స్ యూనియన్ రిజిస్టరు చేయబడింది శ్రీ వాడ్రేవుజ్ఞానేశ్వరరావు అధ్యక్షుడు శ్రీ నన్నాల పైడయ్య కార్యదర్శి

అధికాహారోత్పత్తి పథకాలు

కొత్తఢిల్లీ, మార్చి 11

అధికాహారోత్పత్తి పథకాల కింద కేంద్ర పర్యవేక్షణ రాష్ట్ర పర్యవేక్షణలకు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకు కలిపి 1957-58లో (1958 ఫిబ్రవరి 28వ తేదివరకు) మొత్తం 872 88 లక్షల రూపాయలు విరాళాలు మంజూరు చేసిందనీ ఇందులో రాష్ట్రాలకు 840 48 లక్షలు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకు 31 90 లక్షలు మంజూరు చేయబడ్డాయనీ, శ్రీ ఎ పి జైన్ లోక్‌సభలో సర్దార్ ఇక్బాల్ సింగ్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు

మన ప్రణాళిక ఆకాశానికి నిచ్చెన వంటిది ఏ మాత్రంకాదు

ప్రధాని నెహ్రూ తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 11

'రెండో పంచవర్ష ప్రణాళిక ఆకాశానికి నిచ్చెన వేసినట్లుందని భావించేవారెవరు? వారంతా మతంకోసం కులంకోసం, భాషకోసం, రాష్ట్రంకోసం పోరాడేవాళ్లు ఈ మూఢభావాలు నాకున్నచ్చవు ఇలాంటి వాళ్ళంతా గ్రహణం పట్టిందంటే చాలు గంగలో మునిగివచ్చేరకం తమ దారిద్ర్యాన్ని నిర్జించాలనుకొనే పేదవారికి మాత్రం యీ ప్రణాళిక ఆకాశానికి నిచ్చెన కానేకాదు" అని ప్రధాని నెహ్రూ నిన్న అన్నారు

దేశ ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు నేను పోరాటం సాగించాలని తిరిగి కంకణం కట్టుకుంటున్నానని కూడా నిన్న శ్రీ నెహ్రూ ప్రకటించారు ప్రధానిగాఉన్న నేనుయీపోరాటాన్ని విరమించజాలనంటూ ఆయన నేను రిటైరైన తర్వాత వేరే పనిచేస్తానేమోగాని ప్రధానిగా మాత్రం ప్రజాభ్యుదయం సాధించకతీరదు, ఇది నాకూ తోటివారికీకూడా ఎంతో పెద్దపని అన్నారు స్వాతంత్ర్య పోరాటం ముందు ఆలజ్యాన్ని ఎలా విడువజాలకపోయామో అలాంటిదే ఇదీఅని శ్రీ నెహ్రూ ప్రకటించగా నిన్న ఇండియన్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి

(యు-పి-ఐ)

రైల్వేవారిపై విల్లంబులతో ఆదివాసుల దాడి

రూర్కేలావద్ద సంఘటన

రూర్కేలా, మార్చి 11

నిర్వాసులైన ఆదివాసులు మొన్న సాయింత్రం విల్లంబులతో వచ్చి బాణాలు వేయగా మార్షలింగ్ యార్డు నిర్మాణంలో ఉన్న ఇద్దరు రైల్వేఉద్యోగులకు ఇక్కడికి సమీపంలోఉన్న బండమూండ్ స్టేషన్‌వద్ద తీవ్రగాయాలు తగిలాయి

ఆదివాసులు ఉంటున్న ఒక ప్రాంతాన్ని ఒరిస్సా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి స్వాధీన పరచుకొని మార్షలింగ్ యార్డు నిర్మాణానికై రైల్వేవారికి ఇచ్చింది ఆదివాసులు మాత్రం ఆ ప్రాంతంనుండి తొలగనిరాకరించారు కాని రైల్వే అధికారులు బలవంతాన వారిని వెళ్ళగొట్టారు ఈ సందర్భంగా విల్లంబులతో దాడి జరిగింది పోలీసులువెళ్ళి పలువుర్ని అరెస్టు చేశారు

ప్రస్తుతం పరిస్థితి అదుపులోనేఉంది

(యు పి ఐ)

పంచభక్ష్య పరమాన్నాలతో కుక్కలకు విందు

అహ్మదాబాద్, మార్చి 11

ఇక్కడ ఒక రైతు కుటుంబం పెంచుకుంటున్న 'మోతీ' అనే కుక్క మొన్న చనిపోయింది ఎంతో ఆత్మీయంగా ఆకుక్కను పెంచుకున్న యీ కుటుంబీకులు దాని వియోగ బాధను భరించలేక మూడు దినాల విచారాన్ని ప్రకటించారు ఈ మూడు రోజులూ గ్రామంలోని మొత్తం కుక్క లన్నింటికీ పంచభక్ష్య పరమాన్నాలతో ఆకుటుంబం విందు చేయనిశ్చయించింది

సబర్కాంతా జిల్లాలోని సలార్పు గ్రామం మండి యీ సంఘటన తెలియవచ్చింది

(యు పి ఐ)

బొంబాయికి ఆగాఖాన్ రాక

బొంబాయి, మార్చి 11

నేటి ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చిన ఆగాఖాన్‌కు ఘనమైన స్వాగతం ఇవ్వబడినది

ఆగాఖాన్ వెంట ఆతనితల్లి విన్సెస్ జోన్ అలిఖాన్ కలరు వీరికి శాంతాక్రజ్ విమానాశ్రయంవద్ద ఇస్మాయిలీ తెగవారు మధ్యప్రాచ్యదేశాల రాజ్య ప్రతినిధులు బొంబాయిలోని యు కె డిప్యూటి హైకమిషనర్ ప్రతినిధిస్వాగతం చెప్పారు ఇక్కడ ఆగాఖాన్ 6 రోజులుండి రాజకోట్‌కు వెళ్ళుతారు

భారతదేశంలో పాలవాడకం

న్యూఢిల్లీ మార్చి 11

ఇండియాలో ఏడాదికి ఒక అవు సగటున 360 పౌన్లపాలు' గేదె సగటున 970 పౌన్లపాలు యిస్తాయని ఇండియాలో రోజుకు పాలు, పాల పదార్థాల తలసరి వాడకం 4 77 ఔన్సులనీ, ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎ పి జైన్ లోక్‌సభలో ఈవాళ శ్రీ వి పి నాయర్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు

నేడే చూడండి

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశ్వరకమిషన్ ఏజంటు
టెలిఫోన్ నెం 4941

హైదరాబాదు, మార్చి 11

120 - శేర్లు వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	53-0-0	54-0-0
వెంబర్లు కొ॥	54-0-0	55-0-0
సాంబర్లు కొ॥	57-0-0	59-0-0
సాంబర్లు పా॥	68-0-0	78-0-0
నూకలు	80-0-0	85-0-0
వరంగల్ సాం॥ పా॥	74-0-0	76-0-0
కందులు పెద్దవి	42-8-0	48-0-0
కందులు చిన్నవి	37-0-0	37-4-0
మినుములు	48-12-0	50-2-0
పెసలు	36-0-0	37-0-0
తెల్లం	29-0-0	33-8-0
పెసర్లు కొత్తవి	50-0-0	52-0-0
తెల్లజొన్నలు	33-0-0	36-0-0
పచ్చజొన్నలు	32-0-0	33-0-0
మిరపకాయలు	101-0-0	150-0-0
పసుపు	42-0-0	42-8-0
పుల్లగడ్డ కొ॥	8-0-0	10-8-0
చింతపండు కొ॥	28-0-0	34-0-0
చింతపండు పా॥	18-0-0	20-0-0
నల్ల నువ్వులు	28-8-0	28-12-0
తెల్ల నువ్వులు	80-0-0	95-0-0
బోధన్ శక్కర (సం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	58-0-0	64-8-0
చిన్నకందిపప్పు	48-0-0	50-0-0
సెనగపప్పు		44-0-0
పెసరపప్పు	68-0-0	70-0-0
మినుపపప్పు	67-0-0	69-0-0
బంకపిండి	45-0-0	46-0-0
ఆముదాలు	60-14-0	61-8-0

12 శేర్ల మణుగు

అల్లం	2-0-0	2-8-0
యెల్లిగడ్డ	5-0-0	6-12-0
పల్కు నూనె		14-12-0
అలుగడ్డలు		3-8-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ 4890

హైదరాబాద్, మార్చి 11

బంగారం	112-12-0
అశోకచీపులు	113-4-0
సవరను	72-0-0
వెండి తు 100 కి	193-0-0
వెండి తు 1 కి	1-15-6

గత రెండేళ్లలో భూమిపై రైతుల పెట్టుబడులు తగ్గాయట

భూసంస్కరణ అనిర్దిష్ట స్థితిని గూర్చి శ్రీ తిమ్మారెడ్డి

హైదరాబాదు మార్చి 11

భూ సంస్కరణల విషయం ఇదమిత్థంగా తేలని కారణంగా గత రెండేళ్ళల్లో రైతులు తమ సేద్య భూముల్ని అభివృద్ధి పరచుకోడానికై చేసే ఖర్చు చాలవరకుమానివేశారనిమొన్న వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి అన్నారు భూమిని సేద్యయోగ్యం గాఉంచడానికి కొంత పెట్టుబడి అవసరం అదంతా జరిగితే వ్యవసాయకృషి రాణిస్తుందని ఆయన అన్నారు

అధికోత్పత్తికి గాని భూసంస్కరణ కుగాని యీదృక్పథంతో ఆలోచించడం ముఖ్యమనీ లేకపోతే ఫలసాయం చాల దెబ్బతింటుందనీ ఆయన హెచ్చరించారు (యు పి ఐ)

యిష్టే హార్ హాజరి ప్రతి

కేసునంబర్ (5) 1958

1

మున్సిఫ్ కోర్టు తాలూకా కొల్లాపురం
మహబూబ్‌నగరం జిల్లా

యిజ్లాస్- శ్రీ సయ్యద్ హమీద్ హుసేన్
బి యస్ సి యల్ యల్ బి
మున్సిఫ్ కొల్లాపురం

వెంకట్రామయ్య వాది

ఎదిరి

కంఠం నారాయణమ్మ ప్రతివాది

వ్యాజ్యము - డబ్బు యిప్పించుటకై దావా ప్రవేశ పెట్టిన విషయములో

కంఠం నారాయణమ్మ W/o ఎల్లయ్య వయస్సు 35 సం॥ లు వృత్తి వ్యాపారం పెంట్లవెల్లి గ్రామం ప్రస్తుతనివాసం సంపట్రావు పల్లె గ్రామం కొల్లాపురం తాలూకా ప్రతివాదికి పై మొకద్దమాలో తెలియజేయునదేమన నీ వల్ల రు 877-62 న పై గాడీలు యిప్పించుటకు వెంకట్రామయ్య వాది నీపై, యీ కోర్టులో దరఖాస్తు పెట్టికున్నాడు ఎన్నివిరియాయములు నీకు సమనులు పంపినను నీవు హాజరుకాకుండా యున్నావు మరియు సమనులు నీవు గ్రామములో లేవనే కారణముతో తామీలుకాకుండా వాపసువచ్చుచున్నవి కాబట్టి యిందుమూలముగ నీకు తెలియజేయునదేమన, నీవు తేది 12-3-1958 రోజు బుధవారము ఉదయం 10½ గంటలకు యీ కోర్టులో హాజరై రూల్సుప్రకారం ఉత్తరపు యిచ్చుటలో నీ ఆక్షేపణ ఏమయిన యుండిన ప్రవేశపెట్టుకోవలసినది నీవు హాజరు పైర్ణయించిన తేదికి కాకున్న రూల్సుప్రకారం అసులుకాగలదు తదుపరి నీ ఏలాటి ఆక్షేపణ అంగీకరింపబడదు

తేది 29-2-1958 యీ కోర్టునుండి మా చేవ్రాలుచేసి పంపనైనది

గులాం యాసీన్ ఖాన్
సిరిస్తెదార్

రేపే గొప్ప విడుదల
మాడరన్ థియేటర్స్‌వారి

వీరకంకణం

(తెలుగు)

తా॥ ఎన్ టి రామారావు, జమున, క్రిష్ణకుమారి, గిరిజ, జగయ్య, గుమ్మడి, రెలంగి
సంగీతము దక్షిణామూర్తి

చిత్రా టాకీస్
సికింద్రాబాద్
(పూర్ణా రిలీజ్)

(CIMA)

అద్భుతమైన 24వసంయుక్త వారము

ఎ. వి. ఎమ్. వారి

'భాభి' (హిందీ)

ప్రభాత్ అలంకార్
హైదరాబాద్. సికింద్రాబాద్

నేడు 2 ఆటలు 6-15, 9-30 గం॥

(Trupix) కర్నాటక విడుదల

8 వ సంయుక్త వారము

నేడే చూడండి

శ్రీ రాజారావు దర్శకత్వంలో కళాకారుల ఉత్కృష్టమైన పాత్రలతో చిత్రం

అన్నతమ్ముడు

N.T. రామారావు • జగ్గయ్య • రెలంగి • ముక్కామల • మాలతి • జానకి • రాజసులోచన మరియు

సాగర్ & ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్

మార్కండేయ వరంగల్
ఛమ్రియా విడుదల

(Cima)

మార్చి 13 గురువారము నుండి గొప్ప విడుదల.

ఎన్నో ఉత్తమచిత్రముల ఎన్ సి ఫిల్మ్స్ వారు అదించిన

మరియొక చిత్రమును సమర్పించుచున్నారు

మిస్ బాంబె

తా॥ నళినీజైవంత్, అజిత్, విజయలక్ష్మి

దర్శకత్వం కేదార్‌కపూర్
సంగీతం హన్‌సరాజ్ బెహల్

ఒకే పర్యాయము:

అశోక్ & మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్

(Trupix) విజయ విడుదల

ఎ వి ఎమ్ వారి తెలుగు చిత్రం "భూకైలాస్" లో ఒక దృశ్యం

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ
టెండర్ నోటీసు

రామగుండం థర్మల్ పవర్ స్టేషనువద్ద, పని ప్రారంభమైన వాటి నుండి 31-3-1959 వరకు, బొగ్గుపొడి తొలగించుటకూ వాగన్లకు బొగ్గు ఎత్తుటకూ దింపుటకూ బొక్కక్క పనికి విడివిడిగా సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం చేసిన అధికారికే కోరబడుచున్నవి యిది ప్రతి సంవత్సరం అమలుజరిగే కంటాక్టు టెండరు కవరు మీద 'బొగ్గుపొడి తొలగించుటకు టెండరు' అనీ 'వాగన్లకు బొగ్గు ఎత్తుటకూ దింపుటకూ టెండరు' అనీ, వ్రాయవలెను టెండరు నిర్ణీతఫారములో పంపబడవలెను ఈ ఫారములు 15-3-1958 వరకు ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఫారం 1 కి ఒక రూపాయి చెల్లించి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసరు జనరేషన్, కార్యాలయంలో పొందవచ్చును టెండర్లు 20-3-1958 సాయంత్రం 3 గంటలకు కానీ అంతకు ముందుగాగానీ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, జనరేషన్-కు చేరునట్లు పంపవలెను

సకాలంలో అందిన టెండర్లు సదరు సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయములో 25-3-1958 ఉదయం 11 గంటలకు ఆ సమయానికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును

ఎక్కువ టెండరుగానీ అసలు వచ్చిన వాటిలో ఏ టెండరునైనా గానీ సూపరింటెండింగ్ ఇంజనీరు ఆమోదించాలనే నియమంలేదు, ఆమోదించబడిన టెండరు విషయంలో ఆయన నిర్ణయమే తుది నిర్ణయము

సం యన్ భవనాని
సూపరింటెండింగ్ ఇంజనీరు జనరేషన్
ఆం ప్ర విద్యుచ్ఛక్తి శాఖ, హైదరాబాదు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

కళింగ రిజర్వాయిర్‌కు గండ్లు

అధిక వర్షాలవలన సంభవించినట్లు శ్రీ జె. వి., దర్యాప్తుజరిపే సంకల్పం లేదు

హైదరాబాద్, మార్చి 11

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ గోపాలకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో పారిశ్రామిక ఎస్టేటులను నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వంనుండి ప్రతిపాదనలు చేరినవన్నారు అట్టి ఎస్టేటులలో ఐదు ద్వితీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని విశాఖపట్నం సనత్‌నగర్, విజయవాడ సామర్లకోట సంబ్యాల్లో నెలకొల్పబడుతాయి కేంద్ర సహాయానికి సంబంధించినంతవరకూ ఈ పథకాలు అంచనాలకు అయ్యేఖర్చును గ్రాంటుగాను అసలు పనికిలయ్యే మొత్తం ఖర్చును అప్పుగానూ యివ్వడంజరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు

పోలీసుల సంఘం

హోం మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి శ్రీ రామమూర్తి ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉద్యోగుల సంఘాన్ని గుర్తించవలసిందిగా ప్రభుత్వం కోరబడిందనీ కాని అలా గుర్తించరాదని ప్రభుత్వం నిర్ణయించినదనీ అన్నారు

ఉద్యోగులు శాఖలవారీగా సంఘాన్నికలిగి ఉండవలసిన అవసరంలేదనీ, అదీగాక పోలీసు ఉద్యోగుల ప్రత్యేక పరిస్థితి, ఆ శాఖలోని క్రమశిక్షణల దృష్ట్యా ఆ సంఘాన్ని గుర్తించడం అవాంఛనీయమనీ ఆయనన్నారు

వారు తమవేతనాలను హెచ్చించాలని హోం మంత్రి ఆర్థిక మంత్రి, హోంశాఖ కార్యదర్శి పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్‌ను అభ్యర్థించడానికి నిర్ణయించుకొన్నారని మంత్రి అన్నారు తమ సంఘ అభ్యర్థనలను తీర్చకుంటే నిరాహారదీక్షకు పూనుకొంటానని ఆ సంఘాధ్యక్షుడు ప్రకటించాడా అని ప్రశ్నించగా ఆ సంగతి ప్రభుత్వం [illegible] అన్నారు

ముఖ్యమంత్రి జోక్యం కల్గించుకొని ఏ పోలీసు ఉద్యోగికైనా ఏ యిబ్బంది ఉన్నా వ్యక్తిగతంగా నివేదించుకొనవచ్చునని, అంతేగాని సంఘం తరపున అభ్యర్థిస్తే పాటించబడదని అన్నారు

ఇరిగేషన్ మంత్రి శ్రీ కె వి వరసింగరావు శ్రీ ఎల్లమంచా రెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ నెల్లూరుజిల్లా సుర్వారిపల్లిలోని సుర్వారిచెర్వు విషయమై ప్రాథమిక విచారణ పూర్తిఅయిందన్నారు అయితే దీనివలన ఒక్క 9 ఎకరాల భూమికే ప్రయోజనం కలగగలదు గనుకనూ, ఖర్చు రు 20 000 వరకూ అవుతుంది గనుకనూ ఈ పథకం విరమించుకోబడిందన్నారు

రేపల్లెపాడు పథకం

ఇరిగేషన్ మంత్రి శ్రీ బత్తినరామకృష్ణారెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకాలోని రేపల్లెపాడు ఇరిగేషన్ పథకానికి రు 52 98 000 ఖర్చవుతుందనిఅంచనా వేయబడిందన్నారు ఈ పథకం 1951 మేలో ప్రారంభమైనది ఇప్పుడు దాదాపు పూర్తయింది 1957 నవంబర్ మాసాంతంలోగా రు 85,91 498 ఖర్చయింది ఉక్కుకొరతవలన గేట్లు యింకనూ నెలకొల్పబడక నీరువిడుదల చేయబడనందున యింతవరకూ సేద్యమేమీ జరగలేదన్నారు

కార్మిక, సంఘసంక్షేమశాఖామంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య శ్రీ స్వర్ణవేమయ్య అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ తురువనంపల్లి హరిజనులకుఇండ్ల స్థలాలను కల్పించడానికై చిత్తూరుకలక్టర్ తగుచర్యల్ని గైకొన్నారన్నారు

వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి శ్రీ కేశవరెడ్డి ఎన్ సి శేషాద్రి గారలడిగిన ప్రశ్నకు జవాబిస్తూ తెలంగాణాలో జిల్లా మార్కెటు కమిటీ ఏదీలేదన్నారు

ప్రభుత్వం యిటీవల పప్పుధాన్యాలపై పరిశోధనకు ఒక పథకాన్ని మంజూరి చేసిందని శ్రీ ఎన్ సి శేషాద్రి ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి అన్నారు

పాఠశాలల అప్‌గ్రేడింగ్

విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభిరామారావు శ్రీ రామమూర్తి అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ ఉన్నత పాఠశాలల అప్‌గ్రేడింగ్ డబ్బుపై ఆధారపడి ఉంటుందన్నారు ప్రయివేటు మేనేజిమెంట్లు ఖర్చు నంతాయిస్తే ప్రభుత్వేతర పాఠశాలలు అప్‌గ్రేడ్ చేయబడుతాయన్నారు ఈపాఠశాలల నిర్ణయంలో పరిశ్రమలు ఆర్థిక సుస్థిరత మున్నగు అనేక అంశాలు పరిశీలనకు తీసుకోబడుతాయి

గ్రామ కోర్టులు

న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడు ఒక ప్రశ్నకు జవాబిస్తూ గ్రామాలలో గ్రామకోర్టుల్ని కలక్టర్లు రెవిన్యూబోర్డు సిఫార్సుపై అవసరమైనప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు అవినివిల్ కేసుల్ని పరిష్కరించవచ్చు కలక్టర్లు హైకోర్టు సిఫార్సులపై ప్రభుత్వం అధికారమిస్తే అవి క్రిమినల్ కేసులనుకూడ పరిశీలించవచ్చు

కళింగ రిజర్వాయిర్

ఇరిగేషన్ మంత్రి శ్రీ కె వి వరసింగరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన అవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ గత నవంబర్ లో 24 గంటలలో అనుకోనకుండా 18 అంగుళాల వర్షం పడటం చిత్తూరు జిల్లాలోని కళింగ రిజర్వాయిర్‌కు పెద్దగండి పడడానికి కారణమన్నారు ఈవిషయమై దర్యాప్తు చేయడానికి కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వం సంకల్పించడం లేదని ఆయనన్నారు

భారతదేశంలో అమెరికా వ్యాపారుల పెట్టుబడి

న్యూఢిల్లీ మార్చి 12

భారతదేశంలో 1955 డిసెంబరు 31వ తేదీన అమెరికా వ్యాపారుల పెట్టుబడుల విలువ 41 కోట్ల 16 లక్షల రూ లని కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్, లోక్‌సభలో సర్దార్ ఇక్‌బాల్‌సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు

1948 జూన్ 30వ తేదీన వాటి విలువ 17 కోట్ల 98 లక్షల రూ లనీ 1953 డిసెంబరు 31వ తేదీన వాటి విలువ 30 కోట్ల 91 లక్షల రూ లనీ కూడా ఉపమంత్రి తనసమాధానంలో వివరించారు

స్టెర్లింగు నిలవలు

1950 నుంచి 1957 వరకూ సాలీనా భారతదేశం వాడుకున్న స్టెర్లింగు నిలవల వివరాలు క్రింది పట్టికలో పొందుపరచబడ్డాయి

లోక్‌సభలో శ్రీ హేమరాజ్, జగదీశ్ అవస్థీలు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్రఆర్థికశాఖమంత్రి శ్రీ బి ఆర్ భగత్, యీసమాచారం తెలియజేశారు

సంవత్సరం	స్టెర్లింగు నిలవల మొత్తం	వాడుకున్నది (—)మిగతా సంఖ్యలు చేర్చివి
1949	828 28	—
50	834 42	8 14
51	791 09	53 34
52	705 49	—75 60
53	727 47	21 99
54	730 79	3 32
55	735 18	4 39
56	529 91	—205 27
57	297 65	—232 26

విదేశాలకు చెల్లింపులు

1957 మార్చి నెలనుంచి నవంబరు నెలవరకూ ప్రైవేటు కాతా క్రింద 632 కోట్ల 20 లక్షల రూ లూ, ప్రభుత్వ కాతా క్రింద 349 కోట్ల 80 లక్షల రూ లూ, భారతదేశం విదేశాలకు చెల్లించిందని తాత్కాలిక అంచనాల వల్ల తెలుస్తోంది

లోక్‌సభలో శ్రీ హెచ్ ఎన్ ముఖర్జీ మహమ్మద్ ఇలియాస్‌లు అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ పైసమాచారం తెలియజేశారు

విదేశాలలో విద్యాభ్యాసం చేస్తున్న భారతీయులు

1957 జనవరి ఒకటవ తేదీనాటికి విదేశాలలో విద్యాభ్యాసం చేస్తున్న భారతీయుల సంఖ్య దాదాపు 5583 లోక్‌సభలో శ్రీ రామకిషన్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానంచెబుతూ కేంద్ర విద్యా, వైజ్ఞానిక పరిశోధన మంత్రిత్వ శాఖలో మంత్రి డా॥ శ్రీ మాలి ఈ సమాధానం యిచ్చారు

పాలిటెక్నిక్ శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్య కూడా అందులో చేరి ఉందనీ వారంతా మొత్తం 26 విదేశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారనీకూడా మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు విదేశాలలోని భారత దూత్య కార్యాలయాలలో వారికి అవసరాలను చూస్తూ, తగు సౌకర్యాలు కల్పిస్తున్నాయని కూడా డాక్టర్ శ్రీ మాలి అన్నారు

1957 లో బొగ్గు ఉత్పత్తి

1957 వ సంవత్సరంలో దేశంలో మొత్తం 49 504 071 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. లోక్‌సభలో శ్రీ టి బి విఠల్ రావు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర గనుల శాఖా మంత్రి, శ్రీ కె డి మాలవ్యా యీ సమాధానమిచ్చారు

పల్లి రంగంలో 5 306 870 టన్నుల బొగ్గూ ప్రయివేటు రంగంలో 38 197,701 టన్నుల బొగ్గూ ఉత్పత్తి అయిందని కూడా మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు

కృష్ణయ్య అడిగిన అవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ గత నవంబర్ లో 24 గంటలలో అనుకోనకుండా 18 అంగుళాల వర్షం పడటం చిత్తూరు జిల్లాలోని కళింగ రిజర్వాయిర్‌కు పెద్దగండి పడడానికి కారణమన్నారు ఈవిషయమై దర్యాప్తు చేయడానికి కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వం సంకల్పించడం లేదని ఆయనన్నారు

హిందీలో సాంకేతిక పదాలు

హిందీ భాషలో సాంకేతిక పదాలను రూపొందించేందుకుగాను కేంద్ర విద్యా, వైజ్ఞానిక పరిశోధన మంత్రిత్వ శాఖ హిందీ విభాగంలో 1958 జనవరి 15 వ తేదీన 29 గురు పరిశోధకులు పని చేస్తున్నారనీ, వారు 1957 డిసెంబరు నెలాఖరు వరకూ వివిధ శాస్త్రాలకు సంబంధించిన మొత్తం 110 124 సాంకేతిక పదాలను నిర్ధారించేశారనీ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో స్టేట్ మంత్రి, డా॥ కె ఎల్ శ్రీ మాలి లోకసభలో శ్రీ పరోడియా అడిగిన ఒక ప్రశ్నకు బదాబు యిచ్చారు వీటిలో 12 వేల పదాలను మంత్రివర్గం ఆమోదించి, ప్రకటించిందని కూడా డా॥ శ్రీ మాలి తన సమాధానంలో వివరించారు

ముంద్రా వర్గం కంపెనీలలో పెట్టుబడులు

ముంద్రా వర్గం క్రింద పరిగణింపబడుతున్న కంపెనీలలో కేంద్ర ప్రభుత్వంతో సంబంధంగల ఆర్థిక సహాయ సంస్థలకు ఎన్నివాటాలు న్నాయి? వాటివిలువఎంత? అని లోకసభలో వేయబడిన ఒక ప్రశ్నకు ఆర్థికశాఖ ఉపమంత్రి, శ్రీ బి ఆర్ భగత్‌సమాధానంగా సభకు ఒక పట్టికను అందచేశారు

కేంద్ర ప్రభుత్వంతో సంబంధంగల వాటాలసంఖ్య వాటాల విలువ ఆర్థిక సంస్థలు రూ లలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 12 45,790 1 33 28 318 15,39 780 రూ విలువైన 1 56 104 వాటాలు అడ్వాన్సులకు ప్రత్యామ్నాయంగా సెక్యూరిటీలుగా ఉన్నాయి వివిధసంస్థలకు చెందిన 1 22 88 538 రూ విలువైన 10,89 886 వాటాలు సురక్షితంగా భద్రపరచబడ్డాయి

పునరావాసకల్పన ఆర్థిక సహాయ సంస్థ ఒక కంపెనీకి చెందిన 20 వాటాలు, తెలియదు అడ్వాన్సులకు ప్రత్యామ్నాయంగా సెక్యూరిటిల రూపంలో ఉన్నాయి

జీవితభీమా వ్యాపారసంస్థ 18 78 822 ముంద్రాకు చెందిన 17 కంపెనీలవీ వాటి ఆరు అనుబంధ కంపెనీలవీ 25 15 731 పెట్టుబడులుగా ఉన్నవి

సూడాన్‌లో ప్రభుత్వ పక్షానికి విజయం

ఖార్టం, మార్చి 11

సూడాన్ పార్లమెంటరీఎన్నికలలో 123 స్థానాలలో 72 స్థానాలను సూడాన్ ప్రభుత్వ కొయిలిషన్ పార్టీలు గెలుచుకొన్నవి ఇంకనూ 4 స్థానాల ఫలితాలుప్రకటించబడాలి ప్రభుత్వ మెజారిటీ పక్షమైనఉమ్మా పార్టీ 63 స్థానాల్ని గెలుచుకొన్నది మిశ్రమ ప్రభుత్వంలోని మరోపార్టీ పీపుల్స్ డెమొక్రాట్స్‌కు 19 స్థానాలు వచ్చినవి ప్రతిపక్షాలలో నేషనల్ యూనియనిస్టులకు 23, స్వతంత్రులకు 5 లిబరల్, దక్షిణ ఫెడరలిస్టు పార్టీలకు మొత్తం 21 స్థానాలు వచ్చినవి

ప్రస్తుత ప్రధాని, రక్షణ మంత్రి అబ్దుల్లాఖలీల్ తిరిగి ఎన్నికైనారు 70 పండ్ల వయస్సున్న ఖలీల్ లోగడ ఈజిప్టు సైన్యంలోనూ ఆ తరువాత సూడాన్ సైన్యంలోనూ పనిచేశారు

అత్యుత్తమ మైనది

SANSAR SEWING MACHINE

MANUFACTURERS MAHABIR EXP. & IMP. CO. PVT. LTD.

సెల్సు డిపో
మహావీర్ ఎక్స్‌పోర్టు & ఇంపోర్టు కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్
సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్
హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ
టెండరు నోటీసు

హుసేన్‌సాగర్ పవర్‌హౌస్ వద్ద వాగన్లకు బొగ్గు ఎత్తుటకూ దింపుటకూ సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం చేసిన అధికారికే కోరబడుచున్నవి టెండరు కవరు పై భాగమున హుసేన్‌సాగర్ పవర్‌హౌస్ వద్ద వాగన్లనుండి బొగ్గుదించుటకు ఎత్తుటకు" అని వ్రాయవలెను యీ కంట్రాక్టు పని ప్రారంభమైన నాటి నుండి 31-3-1959 వరకు అమల్లో వుంటుంది టెండరు నిర్ణీతఫారములో పంపబడవలెను ఈ ఫారములు 15-3 1958 వరకు ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఒక రూపాయి చెల్లించి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, జనరేషన్ కార్యాలయంలో పొందవచ్చును టెండర్లు 20-3-1958 సాయంత్రం 3 గంటలకు గానీ, అంతకుముందు గానీ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు- జనరేషన్-కు చేరునట్లు పంపవలెను

సకాలంలో అందిన టెండర్లు సదరు సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయములో 24-3-1958 ఉదయం 11 గంటలకు ఆ సమయానికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును

ఎక్కువ టెండరుగానీ, అసలు వచ్చిన వాటిలో ఏ టెండరునైనా గానీ సూపరింటెండింగ్ ఇంజనీరు ఆమోదించాలనే నియమంలేదు ఆమోదించిన టెండరు విషయంలో ఆయన నిర్ణయమే తుదినిర్ణయము

సం యన్ భవనాని
సూపరింటెండింగ్ ఇంజనీరు జనరేషన్,
ఆం ప్ర విద్యుచ్ఛక్తి శాఖ, హైదరాబాదు

యి హై కో ర్ హా జ రి ప్ర తి వా ది

కేసు నంబర్ (3) 1958

1

మున్సిఫ్ కోర్టు తాలూకా కొల్లాపురం
మహబూబ్‌నగరం జిల్లా

యిల్లాన్ - శ్రీ సయ్యద్ హామీద్ హుసేన్
బి యస్ సి యల్ యల్ బి,
మున్సిఫ్ కొల్లాపురం

వీరబొమ్మ వెంకట్రామయ్య ... వాది
ఎదిరి

లగిశెట్టి లక్ష్మీనారాయణ ప్రతివాది

వ్యాజ్యము - డబ్బు యిప్పించుటకై దావా ప్రవేశ పెట్టిన విషయములో

లగిశెట్టి లక్ష్మీనారాయణ వ॥ రామయ్య, వయస్సు 60 సం॥లు వృత్తి వ్యాపారం నివాసం కొండూరు గ్రామం, తాలూకా కొల్లాపురం ప్రతివాదికి, పై మొకద్దమాలో తెలియ జేయునదేమన, నీ వల్లరు 127 00 గాడీలు యిప్పించుటకు వీరబొమ్మ వెంకట్రామయ్య వాది, నీ పై యీ కోర్టులో దరఖాస్తు పెట్టుకున్నాడు ఎన్ని పరియాయములు నీకు సమనులు పంపినను నీవు హాజరుకాకుండా యున్నావు మరియు సమనులు నీవు గ్రామములో లేవనే కారణముతో తామీలుకాకుండా వాపసు వచ్చుచున్నవి కాబట్టి యిందు మూలకముగ నీకు తెలియ జేయునదేమన నీవు తేది 12-3-1958 రోజు బుధవారం ఉదయం 10½ గంటలకు యీ కోర్టులో హాజరై రూల్సు ప్రకారం ఉత్తరువు యిచ్చుటలో నీ అక్షేపణ ఏమయిన యుండిన ప్రవేశ పెట్టుకోవలసినది నీవు పై నిర్ణయించిన తేదీకి రాకున్న రూల్సు ప్రకారం అమలు కాగలదు తదుపరి నీ ఏలాటి అక్షేపణ అంగీకరింపబడదు

తేది 28-2-1958 యీ కోర్టునుండి మాచే వ్రాలుచేసి పంపనైనది

గులాం యాసీన్ ఖాన్
సిరిస్తేదార్

ది వర్మా ఫార్మసి ప్రై. లిమిటెడ్ పూనా-2
అమృత్

పై కనబరచిన "అమృత్" ప్రతి ఇంటియందును యుండవలసిన మందు, దీనికి అన్ని నొప్పులను దూరము చేయగల శక్తి యున్నది తల నొప్పి త్వరితముగా అన్ని మందులకన్న గుణమునిచ్చి చూపగల శక్తి యున్నది దీనిని పెద్దలందరు కూడ ఉపయోగించవచ్చును

ప్రతిచోట అమ్మబడును

టెండరు నోటీసు

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధించబడివున్న పశువైద్య పశుపోషణ కళాశాలకు చెందిన పశుపోషణ డేయిరీకి 1958-59 సంవత్సరానికి కావలసిన పశువుల మేతకొరకు, వ్యాపారంలో పూర్వానుభవం వుండి, నమ్మకమైన కంట్రాక్టర్ల వద్దనుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు 25-3-1958 మధ్యాహ్నం 2 గంటల వరకు దిగువ సంతకం చేసిన అధికారికే స్వీకరించబడును

సప్లయిచేయవలసిన మేతరకాలు, బయానా ధనం టెండరు ఫారములు వగైరా వివరాలు సదరు అధికారి కార్యాలయంలో రెండు రూపాయలు చెల్లించి పొందవచ్చును ఈ సొమ్ము మురకా యివ్వబడదు

సం యం అహ్మద్ హుసేన్, ప్రిన్సిపాల్
పశువైద్య పశుపోషణకళాశాల
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు-7.

హై. పు. సం. సచివాలయము
హైదరాబాదు-ద

(క్రమ సంఖ్య (27) తేది 11-3-1958

సూచనా పత్రము

గౌ॥ పు పా సభ్యులకు

కార్పొరేషన్ సూచనాపత్రము నం॥ (25 తేది 19-2-58 లోని వాయిదా వేయబడిన అంశముల నం 8 నుంచి 24, 28 మొదలు 30, మరియు 32 మొదలు 49 వరకు, పరిష్కారము నిమిత్తము కార్పొరేషన్ యొక్క వాయిదా సమావేశము తేది 17-3-58 సోమవారం వాడు సాయంత్రము గం॥ 4 కు పురపాలక భవనములో జరుగగలదు సమావేశంలో పాల్గొందురని ఆశిస్తున్నాను

ఇట్లు
ప్రేమ్‌చంద్,
(కార్యదర్శి)
హై పు సం.

మార్చి 14 శుక్రవారము నుండి గొప్ప విడుదల.

ఇంపైన పాటలు, సొంపైన నృత్యములతో నిండిన ఉత్తమ కథాన్వక

యూనిటీ ఫిలిమ్స్ "భలా ఆద్మి"

తా॥ అనితగుహ, చంద్రశేఖర్, భగవాన్, కుమ్‌కుమ్, కుమార్, ప్రతిమాదేవి, ఉల్హాస్.

యాకుత్ సుహాల్ — హైదరాబాద్
జి యా — హైదరాబాద్
??? — సికిందరాబాద్

Trupix

నేటి రాత్రి

మరఫురాని మహత్తర చారిత్రాత్మక గాథ
నేడే చూచి ఆనందించండి

వర్మ ఫిలిమ్స్
భాఘి-సిపాయి

తా॥ మధుబాల, రంజన్, పూర్ణిమ, ఓంప్రకాష్

ప్యాలెస్ & అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్



ప్యాలెస్‌లో ప్రతి రోజు సా॥ 3-30 గం॥ మ్యాటిని
మరియు పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్ సిండ్ - లాతూర్
త్వరలో శారద- నాందేడ్
ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్

(Trupix)

నేటి రాత్రి

జయభేరి మ్రోగిస్తున్న 4 వ సంయుక్త వారం!

జగ్గయ్య, అమర్‌నాథ్, ఏ వి సుబ్బారావు శివరావు, సూర్యకళ, రేవతి, లలితాపవర్ కనకం,

నందీ పిక్చర్స్ సమర్పించు

* శ్రీకృష్ణగారడి *

(అనుభీమార్జున గర్వభంగము)

కమల్ — హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్.
లక్ష్మి — వరంగల్.
ప్రభాత్ — నిజామాబాద్

(Trupix) ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

Edited PrintedPudlished by N Narotham Reddy M A forthe Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad- (A P.)